పెన్ పవర్
తెలంగాణ రౌండప్



నిరంజన్ కాలనీలో రెండు పర్మిషన్‌లతో ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్.. అదనంగా అక్రమ సెల్లార్..

# పట్టణ ప్రణాళికనా..? ముడుపుల ప్రణాళికనా..?

## చట్టం ఒకలా..! అమలు మరోలా..! 'బి-అలర్ట్' నిర్మాణ చట్టాలు నిర్వీర్యం..!

- అక్రమ నిర్మాణాలకు 'లంచాలే' లక్ష్యంగా విధులు..? సమపాళ్ళలో పంపకాలు..?
- తాజా హోటల్ పక్కన ఏసిపి సమక్షంలోనే సీజింగ్‌లు-కూల్చివేతలు..!
- బహుదూర్‌పల్లిలో 1500 గజాల అక్రమ షెడ్డును కూల్చింది కూడా ఏసిపి సారే..
- అయినప్పటికీ రెండు అక్రమ నిర్మాణాలు ఎలా పూర్తయ్యాయి సారూ..?
- నిరంజన్ కాలనీలో రెండు పర్మిషన్‌లు- ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్..
- అదనంగా అక్రమ సెల్లార్.. ఏ నిర్మాణ చట్టంలో ఇలా నిర్మించుకోవచ్చని ఉంది..
- టెక్ మహీంద్రా ఎదురుగా కూల్చేసిన అక్రమ నిర్మాణం ఎలా రంగులేశారు సారూ..




అక్రమ నిర్మాణమని ఇలా సీజ్ చేసిన టౌన్‌ప్లానింగ్ అధికారులు..



టెక్ మహీంద్రా ఎదురుగా, పర్మిషన్ రెండంతస్తులు- నిర్మాణం ఐదంతస్తులు.. కూల్చేసినదే నిర్మించారు..

- టిజి-బిపాస్, బిల్డ్‌నవ్ చట్టాలను తుంగలో తొక్కుతున్న 'కరప్షన్' ముఠా..?
- దుండిగల్ సర్కిల్‌లో ఏసిబి దాడులు జరిగిన తర్వాతే 'రెట్టింపు'అయిన అవినీతి..!
- 'అనిశా'దాడులతో ఇప్పటివరకు కఠినమైన చర్యలు చేపట్టిన దాఖలాలు ఉన్నాయా..?
- కఠిన చర్యలు ఉంటే,ఇలాంటి ప్రమాదకర కట్టడాలకు టౌన్‌ప్లానింగ్ సహకరిస్తుందా..?
- తెలంగాణ స్వ రాష్ట్ర సాధనే..! ఈ తరహా కరెప్షన్‌కు ప్రాధాన్యత సంతరించుకుందా..?

- మోస్ట్ డేంజరస్ కన్‌స్ట్రక్షన్స్ ఏ దుండిగల్ సర్కిల్-59 సిఎంసి లిమిట్స్..
- నేతల సిఫార్సుల మాటున 'లంచా'వతారుల విధుల నిర్వహణ..
- టిజి-బిపాస్ చట్టంతో అక్రమ కట్టడాలపై బహిరంగంగానే ముడుపుల దందా..?
- అక్రమ కట్టడాల నియంత్రణకు నియమించిన చైన్‌మెన్‌లు ఏమయ్యారు..?



సీజ్‌చేసిన అక్రమ నిర్మాణమే ఇలా కమర్షియల్ కాంప్లెక్స్‌గా సిద్ధం.. అంతా ఏసిపి అనుగ్రహం..




టెక్ మహీంద్రా ఎదయరుగా ఇలా కూల్చివేతల తర్వాతే.. పూర్తయింది..

అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించిన సర్కిల్-59లో..! అధికారుల తీరు అదేవిధంగా ఉంది ఏమాత్రం మార్పు లేదు.. అక్రమమని తెలిసినా, బహిరంగంగానే సహకరించడం, ఆనవాయితీగా మారింది.. "నోటీసులు-సీజింగ్‌లు-కూల్చివేతలు" ఇవన్ని చట్టప్రకారమే చర్యలు అయినప్పటికీ.. అక్రమ కట్టడంలో మార్పులు ఏమాత్రం ఉండవు.. చట్టాలను నిర్వీర్యం చేస్తూ, నిబంధనలు కాలరాస్తున్న సంబంధిత అధికారులు, "పట్టణ ప్రణాళికా విభాగంలో- ముడుపుల ప్రణాళికలు రూపొందిస్తున్నారనే ఆరోపణ తలెత్తుతున్నాయి.. ఈ వ్యవస్థ సిఎంసి వ్యాప్తంగా ఒక మాఫియాగా తయారైందని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.. కనీసం ఉన్నతాధికారులు అయినా, ఈ అక్రమ నిర్మాణాల దందాలను అరికడతారని అనుకుంటే..! దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు.. "తిలాపాపం తలాపిడికెడు" అన్న చందంగా తయారైందని, పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.. ప్రస్తుతం టౌన్‌ప్లానింగ్ వ్యవస్థలో "టిజి-బిపాస్ బిల్డ్‌నవ్" చట్టాలకు విలువ లేకుండా పోయింది.. అక్రమ నిర్మాణాల నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా, కఠినమైన నిబంధనలతో రూపొందించిన 2019-20 టిజి-బిపాస్ చట్టం అధికారుల చేతిలో, కీలు బొమ్మగా మారి, అబాసు పాలవుతోంది.. సిఎంసి జోనల్ కమిషనర్‌లు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారులను నియమించినా..! ప్రయోజనం శూన్యం..

సిఎంసి బ్యూరో, పెన్ పవర్, జూన్ 22:

-4లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## యోగాతో శారీరక-మానసిక ఆరోగ్యం: సీనియర్ జర్నలిస్టు సుధీర్..

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఘనంగా యోగ శిబిరం..
యోగ శిబిరంలో 200 మంది ఔత్సాహికుల పాల్గొన్నారు..



సుధీర్ మంకాల.. సీనియర్ జర్నలిస్టు, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు..

- ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగా సాధన చేయాలి:జర్నలిస్టు సుధీర్..
- యోగా ద్వారా శారీరక దృఢత్వం, రోగనిరోధక శక్తి పెరుగుతుంది..!
- ధ్యానం, ప్రాణాయామంతో మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుంది..
- సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన నిద్ర ఆరోగ్యానికి ఎంతో అవసరం..
- యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం..!

-5లో

## అమాయక దంపతుల ఫ్లాట్ కాజేసి..!

రూ.54 లక్షల బ్యాంకు లోన్.*

*-బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు..! సోమవారం రిమాండ్‌కి తరలింపు..*




## అమాయక దంపతుల ఫ్లాట్ కాజేసి..! రూ.54 లక్షల బ్యాంకు లోన్..

- బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు..! సోమవారం రిమాండ్‌కి తరలింపు..
- మూడు రోజుల క్రితం ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..
- పరారీలో ఉన్న మరో నిందితుని కోసం గాలింపు చర్యలు..

-6లో

# పట్టణ ప్రణాళికనా..? ముడుపుల ప్రణాళికనా..?





బహుదూర్‌పల్లిలో నోటీసులు జారీ చేసిన, సిద్దార్థ అక్రమ నిర్మాణం.. అధికారుల అనుగ్రహంతో పూర్తి..



బహుదూర్‌పల్లి చౌరస్తా సమీపంలో 1500 గజాల్లో అక్రమ షెడ్డు.. కూల్చిన తర్వాతే ఇలా పూర్తయింది..



1500 గజాల అక్రమ షెడ్డును కూల్చిన నాటి ఫోటో..

## ఒప్పందం కుదిరిందా..? కూల్చిన నిర్మాణం పూర్తయింది..!

దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు-చైన్‌మెన్‌లు అక్రమ నిర్మాణాలపై ప్రశ్నిస్తే సమాధానం ఉండదు.. ఎందుకంటే వాళ్లకు తెలిసే జరుగుతున్నవి కాబట్టి.. టెక్ మహీంద్రా ఎదురుగా, రెసిడెన్షియల్ అనుమతులతో 'ఓయో' హోటల్‌ల కోసం భారీ అక్రమ నిర్మాణం చేపడుతుండగా.. ఓ అక్రమ నిర్మాణాన్ని పక్కింటికి ఆనుకుని నిర్మింస్తూ, ఏమాత్రం సెట్‌బ్యాకులు లేకుండా..! స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలం కూడా ఆక్రమించి, గదులు నిర్మిస్తూ పైన అదనంగా మూడు అంతస్తులు కలిపి మొత్తం ఐదంతస్తుల నిర్మాణం ప్రమాదకరంగా నిర్మించాడు.. దీంతో 'పెన్ పవర్' దినపత్రికలో పలుమార్లు వార్తను ప్రచురించగా.. పోరుపొడలేక అన్నట్టు, గతనెల (మే 12న) దుండిగల్ సర్కిల్-59 సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.. అయితే ఒప్పందం ముందే కుదుర్చుకున్నారో లేక కూల్చివేతల తర్వాతే బేరం కుదిరిందో తెలియదు కానీ..! కూల్చేసిన సంబంధిత అక్రమ నిర్మాణం పూర్తిచేసి, ప్రస్తుతం బయట రంగులు, లోపల పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈ విషయాన్ని, ట్విట్టర్ (ఎక్స్) ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా.. ఓ అధికారికి పౌరుషం పొచుకు రావడం అనుమానాలకు తావిస్తోంది..

**దుండిగల్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో బాధ్యతలు చేపట్టిన ఇద్దరు అధికారుల రూటే సపరేటు..? ఒంటెద్దు పోకడలతో విచ్చలవిడిగా, అక్రమ కట్టడాలకు సహకరించడమే విధుల నిర్వహణగా లక్ష్యంగా పెట్టుకున్నారని సర్వత్రా విమర్శల వెల్లువెత్తుతున్నాయి.. పేరుకే పట్టణ ప్రణాళిక..! ఈ విభాగం అధికారుల ముసుగులో, అక్రమ నిర్మాణాల దందాకు తెరలేపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్న ఆ ఇద్దరు అధికారులు, ఉన్న బాధ్యతల్లోనే పారదర్శకతకు దిక్కు మొక్కు లేదంటే..! అదనంగా 'నిజాంపేట్' సర్కిల్‌లో ఇంచార్జ్.. బాధ్యతలు అప్పగించడంపై సర్వత్రా వ్యతిరేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మరోవైపు కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్. వెంకట మణికరణ్ అక్రమ నిర్మాణాలపై కఠినమైన చర్యలకు ఆదేశించినా..! ఆ ఇద్దరు "ఎద్దేమంటే తెడ్డేమనే" తీరుతో నేతల సిఫార్సులు ఉన్నాయని, మభ్యపెట్టి, చర్యలకు దూరంగా ఉంట్టున్నట్లు సమాచారం.. అందుకే డీసీకూడా ఏమిచేయలేక, ఇంత జరుగుతున్నా ఏమి చెప్పలేక పోతున్నారని తెలుస్తోంది..**

## 'నిరంజన్' కాలనీలో..! నిబంధనలకు తూట్లు..!

దుండిగల్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారుల ముందు నిర్మాణ చట్టాలు కూడా, దిగతుడుపేనని నిరూపిస్తున్నారు.. గండిమైసమ్మ సమీపంలోని నిరంజన్ కాలనీకి సంబంధించిన రెండు ప్లాట్‌లు 200 ఫీట్ల నర్సాపూర్ ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్నాయి.. రెండు రెసిడెన్షియల్ అనుమతులు మంజూరు చేయగా..! ఆ రెండు పర్మిషన్‌లు కలిపి ఒకటే కమర్షియల్ కాంప్లెక్స్‌గా నిర్మాణం చేపట్టడం గమనార్హం.. ఈ మొత్తం బిల్డింగ్‌కు అక్రమంగా సెల్లార్ నిర్మాణం అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తుంది.. నిహాయితీగా వ్యవహరిస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారులూ, ఈ అవినీతి పనులు ఏందో చెపుతారా..? అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.. నిత్యం అక్రమ నిర్మాణాల నియంత్రణ పేరిట, పర్యవేక్షణ కోసం, ఫీల్డ్‌లోనే ఉంటున్న టౌన్‌ప్లానింగ్ చసూపర్‌వైజర్, చైన్‌మెన్‌లు, సిబ్బంది దృష్టిలో ఉన్నప్పటికీ..! సంబంధిత అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తున్నారు..! జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ జారీచేసిన "సర్క్యులర్"ను కాలరాస్తున్నారు.. టిజి-బిపాస్ చట్టాలు కఠినమైనవే అయినప్పటికీ..! అధికారులే నిర్వీర్యం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..



పోలీస్ స్టేషన్ వెనుకవైపున, బిల్డర్ లక్ష్మణ్ యాదవ్ అక్రమ నిర్మాణం..





- 3 పేజీ తరువాయి

నాడు గ్రామ పంచాయతీ, నేడు మున్సిపల్ కార్పొరేషన్ వ్యవస్థలో టౌన్‌ప్లానింగ్ విభాగం అత్యంత కీలకమైనది.. ఎలాంటి అవకతవకలు జరుగకుండా, సామాన్యులకు సైతం నిర్మాణ అనుమతులు సులువుగా, లభించేందుకు, అధికారుల కరప్షన్‌ను అరికట్టేందుకు..! న్యాయ పరమైన సూచనలు, సలహాలతో, కఠినమైన నిబంధనలు, సబ్ సెక్షన్‌లు, పొందపరిచిన "టిజి-బిపాస్" చట్టాన్ని, 2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసింది.. అయినప్పటికీ కొందరు అవినీతి అధికారుల చేతివాటానికి టిజి-బిపాస్ చట్టం తోపాటు, ఇన్‌స్టాంట్ అప్రువల్ పేరుతో బిల్డ్‌నవ్ చట్టప్రకారం, పర్మిషన్‌లు జారీచేస్తూ, నిబంధనలు కాలరాస్తున్నారు.. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ, అధికారపార్టీ నాయకుల "సిఫార్సులు"(రికమండేషన్) ఉందనే సాకుతో ప్రమాదకర అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం అలవాటుగా మారింది.. దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ అక్రమ నిర్మాణాలు మొత్తం టౌన్‌ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే నిరాటంకంగా కొనసాగటంపై సిఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ దృష్టికి వెళ్ళినా, మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది..

## తాజా హోటల్ పక్కన.. టౌన్‌ప్లానింగ్ వాటా ఎంత..?

దుండిగల్ సర్కిల్ సిఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరు "వసూళ్ళకే" పరిమితం అయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యల సాకుతో..! "నోటీసులు-సీజింగ్‌లు" తూతూ మంత్రంగా కూల్చివేతలు..! అయినప్పటికీ సంబంధిత అక్రమ నిర్మాణాలు చెక్కుచెదరకుండా దర్జాగా పూర్తిచేయడంలో ఆంతర్యం ఏమిటి..? ముడుపులు ముట్టక ముందు కూల్చివేతలు..! ముట్టాక చర్యలకు దూరమా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.. దీనికి దుండిగల్ టౌన్‌ప్లానింగ్ ఏసిపి సమాధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. 200 ఫీట్ల వెడల్పుతో ఉన్న నర్సాపూర్ రహదారిపై, కమర్షియల్ పర్మిషన్‌లకు బదులు..! "స్టిల్ట్2" రెసిడెన్షియల్ అనుమతులు మంజూరు చేశారు.. సంబంధిత నిర్మాణ దారుడు అక్రమ సెల్లార్, జీరో సెట్‌బ్యాకులు, అదనంగా 2 అంతస్తులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించడం గమనార్హం.. "టిజి-బిపాస్- బిల్డ్‌నవ్" చట్టప్రకారం పర్మిషన్‌లో నిబంధనలు సూచించినప్పటికీ..! అక్రమార్కులు బరితెగించి నిబంధనలు ఉల్లంఘించి నిర్మిస్తుంటే..! టౌన్‌ప్లానింగ్ అధికారులు ముడుపులతో సరిపెట్టడం గమనార్హం..? 2026 జనవరి 28న దుండిగల్ ఏసిపి శ్రీనివాస్ అట్టహాసంగా చైన్‌మెన్‌లతో వెళ్ళి సీజ్ చేశారు.. ఆతర్వాత 2026 మార్చి 26న ఏసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలోనే జేసిబితో కూల్చివేతలు జరిపారు.. అయినప్పటికీ సంబంధిత అక్రమ నిర్మాణం పూర్తి చేయడానికి ఎవరి వాటా ఎంత..? అనే ప్రశ్నలు ప్రధానంగా ఉత్పన్నం అవుతున్నాయి..

# కొత్త నిర్మాణాలకు కండిషన్స్...

### 10 శాతం రీసైకిల్ చేసిన నిర్మాణ సామగ్రి

**హైదరాబాద్ , జూన్ 22, పెన్ పవర్:** హైదరాబాద్ మహానగర పరిధిలో పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయడంపై తెలంగాణ ప్రభుత్వం కఠిన నిషేధం విధించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ శు క్రవారం జీవో 626ను విడుదల చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ నిలిపివేత, జరిమానాలు, వాహనాల సీజ్ వంటి చర్యలు ఉంటాయని హెచ్చరించింది. అలాగే ప్రభుత్వ, పెద్ద భవన నిర్మాణ ప్రాజెక్టుల్లో కనీసం 10 శాతం రీసైకిల్ చేసిన నిర్మాణ సామగ్రిని వినియోగించడాన్ని తప్పనిసరి చేసింది.హైదరాబాద్ నగర చుట్టుపక్కల పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు నగర పరిశుభ్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. నగరంలో విచ్చలవిడిగా జరుగుతున్న భవన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను చెరువులు, కాలువలు, రహదారులు, ఖాళీ బహిరంగ ప్రదేశాల్లో పడేయడంపై ప్రభుత్వం పూర్తిగా నిషేధం విధించింది. ఈ నిబంధనలను అతిక్రమించి అక్రమంగా వ్యర్థాలను పారవేసే వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ శు క్రవారం జీవో 626 జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో ఈ సరికొత్త నిబంధనలు తక్షణమే అమల్లోకి రానున్నాయి.నూతన నిబంధనల ప్రకారం.. ఎవరైనా బిల్డర్ లేదా యజమాని నిర్మాణ వ్యర్థాలను బహిరంగంగా గుర్తింపు లేని చోట్ల వేసినట్లు తేలితే.. ఆయా భవనాలకు సంబంధించిన ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీని అధికారులు నిలిపివేస్తారు. వీటితో పాటు సదరు ఉల్లంఘనదారులకు భారీగా జరిమానాలు విధించడంతో పాటు వ్యర్థాల అక్రమ రవాణాకు ఉపయోగించిన లారీలు, టిప్పర్లు వంటి వాహనాలను స్పాట్‌లోనే సీజ్ చేస్తారు. భవన నిర్మాణానికి సంబంధించిన ఇతర అనుమతులను రద్దు చేయడమే కాకుండా.. సదరు నిర్మాణ సంస్థలను లేదా కాంట్రాక్టర్లను శాశ్వతంగా ప్రభుత్వ బ్లాక్ లిస్ట్‌లో పెడతామని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. ఈ వ్యర్థాలను పారేయడానికి ప్రభుత్వం ఇప్పటికే అధికారిక గుర్తింపు పొందిన రీసైక్లింగ్ ప్రాసెసింగ్ కేంద్రాలను శంషాబాద్, తూముకుంట, జీడిమెట్ల, ఫతుల్లాగూడ ప్రాంతాల్లో ఏర్పాటు చేసింది. ఎక్కడ వ్యర్థాలు ఉత్పత్తి అయినా కేవలం ఈ కేంద్రాలకే తరలించాల్సి ఉంటుందిఇకపై నగరంలో కొత్త భవన నిర్మాణ, లేఅవుట్, లేదా పాత భవనాల కూల్చివేత అనుమతులు పొందాలంటే దరఖాస్తుదారులు సరికొత్త నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. అనుమతుల దరఖాస్తుతో పాటే వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక, వ్యర్థాల పునర్వినియోగ ప్రణాళికను మున్సిపల్ అధికారులకు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. తాము ఎట్టిపరిస్థితుల్లోనూ నగర పరిధిలో అక్రమంగా వ్యర్థాలను డంపింగ్ చేయబోమని దరఖాస్తుదారుడు స్వయంగా ఒక హామీ పత్రాన్ని కూడా జత చేయాలి. ఈ నియమ నిబంధనలు సక్రమంగా పాటించని ఏ భవనానికి కూడా పనులు పూర్తయిన తర్వాత ఓసీ జారీ చేయబోరని ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది.మరోవైపు.. పర్యావరణ హితాన్ని ప్రోత్సహించేందుకు వ్యర్థాలను ప్రాసెస్ చేసిన తర్వాత లభించే రీసైకిల్డ్ నిర్మాణ సామగ్రిని ప్రభుత్వ పనుల్లో పెద్ద ఎత్తున వినియోగించాలని ఆదేశించింది. 20 వేల చదరపు మీటర్లకు పైబడి నిర్మించే భారీ ప్రైవేట్ నిర్మాణ ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, రహదారులు, ఇతర కీలక మౌలిక సదుపాయాల పనుల్లో రీసైకిల్ చేసిన సీ అండ్ డి మెటీరియల్‌ను వాడటం ఇకపై వంద శాతం తప్పనిసరి. అలాగే భవిష్యత్తులో వచ్చే అన్ని రకాల ప్రభుత్వ టెండర్లలో కనీసం 10 శాతం నిర్మాణ సామగ్రి కేవలం ఈ రీసైకిల్ ఉత్పత్తుల నుంచే కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ ఆ సామగ్రి మార్కెట్‌లో అందుబాటులో లేకపోతే.. సంబంధిత ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది.



సుధీర్ మంకాల.. సీనియర్ జర్నలిస్టు, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు..



# యోగాతో శారీరక-మానసిక ఆరోగ్యం: సీనియర్ జర్నలిస్టు సుధీర్

- ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగా సాధన చేయాలి:జర్నలిస్టు సుధీర్..
- యోగా ద్వారా శారీరక దృఢత్వం, రోగనిరోధక శక్తి పెరుగుతుంది..!
- ధ్యానం, ప్రాణాయామంతో మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుంది..
- సమతుల్య ఆహారం, క్రమబద్ధమైన నిద్ర ఆరోగ్యానికి ఎంతో అవసరం..
- యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం..!

- అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఘనంగా యోగ శిబిరం..
- యోగ శిబిరంలో 200 మంది ఔత్సాహికుల పాల్గొన్నారు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూన్ 22:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శివోహం యోగా రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ శిబిరానికి విశేష స్పందన లభించింది.. సుచిత్రా సర్కిల్‌లో టీఎన్ఆర్ క్లబ్ హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది యోగా ఔత్సాహికులు పాల్గొన్నారని సీనియర్ జర్నలిస్టు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధీర్ మంకాల అన్నారు.. ఈ సందర్భంగా నిర్వాహకులు పాల్గొన్న వారికి వివిధ యోగాసనాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను యోగా గురువు వివరించారు..ఈ యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుధీర్ మంకాల, భరత్ సింహారెడ్డి హాజరయ్యారు.. జర్నలిస్టు సుధీర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఉల్లాసం లభిస్తాయని అన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని ఆయన సూచించారు.. అంతర్జాతీయ స్థాయిలో భారతీయ యోగాకు లభిస్తున్న ఆదరణ ఎంతో గర్వకారణమని పేర్కొన్న ఆయన, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మణ్, మురళీమోహన్, ప్రహ్లాద్, సురేందర్ రావు, మురళి, సమ్మయ్య, మహిపాల్ రెడ్డి, ప్రకాష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.







# యూరియా కొరత రైతులకు లేదు.. ఓన్లీ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీలోనే షార్టేజ్: మంత్రి వివేక్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత లేదని.. కేవలం కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీలోనే ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. సోమవారం (జూన్ 22) చెన్నూరు నియోజకవర్గంలోని జైపూర్‌లో రూ.25 లక్షల జూ= నిధులతో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్?కు మంత్రి వివేక్ శంకుస్థాపన చేశారు. అలాగే భీమారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గర్ల్స్ హై స్కూల్‌లో రూ.66 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతుల గదులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడలేదని.. చివరి గింజ వరకు సక్సెస్ ఫుల్‌గా ధాన్యం కొనుగోళ్లు చేశామన్నారు. కొంత లారీల కొరత ఉండటంతో మైనింగ్, సింగరేణి లారీలను ఉపయోగించామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు లేకున్న బీఆర్ఎస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి ధర్నాలు చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఉసిగొల్పిన రైతులు ధర్నాల్లో పాల్గొనలేదని చెప్పారు.

**వాన కాలం సీజన్‌కు సరిపడా యూరియా:**

ఈ వానకాలం సీజన్‌కి రైతులకు సరిపడా యూరియా ఉందని మంత్రి వివేక్ తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని.. అవసరం ఉన్నంత వరకే యూరియా వాడాలని సూచించారు. యూరియా యాప్?తోనే క్రమపద్ధతిలో యూరియా పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ 2026, జూన్ 30న రైతు భరోసా నిధులు పంపిణీ చేస్తామని రైతులకు శుభవార్త చెప్పారు.

**జర్మన్ లాంగ్వేజ్‌తో విదేశాల్లో ఉద్యోగాలు:**

జర్మన్ లాంగ్వేజ్ నేర్చుకుంటే విదేశాల్లో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి వివేక్ తెలిపారు. ఫారెన్ లాంగ్వేజెస్ నేర్చుకుంటే మంచి ఫ్యూచర్ ఉంటుందన్నారు. ఫారెన్ లాంగ్వ?్వేజెస్ ట్రైనింగ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యావీజూవీను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగాల ద్వారా ఏడాదికి రూ.25 లక్షల వరకు సంపాదించవచ్చని చెప్పారు.

**మందమర్రిలో కొత్త మైన్:**

మందమర్రిలో కొత్త మైన్ రాబోతుందని.. దీనికి సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ అతి త్వరలో వస్తుందని మంత్రి వివేక్ తెలిపారు. దీంతో ఈ ప్రాంతంలో మరో 5 వేల ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకుని తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి మొదటి ప్రయార్టీ ఇస్తుందని చెప్పారు. చెన్నూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. త్వరలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అందుబాటులోకి వస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

- పెళ్లి ఖర్చుల కోసం ఎదురు చూస్తున్న దంపతులకు రూ.25 లక్షలు అప్పు..
- ఆతర్వాత ఒరిజినల్ పత్రాలు తనకా పెట్టించుకున్న నిందితుడు..
- అమాయక దంపతుల ఫ్లాట్‌ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసున్నాడు..
- వెంటనే ఫ్లాట్ పత్రాలతో రూ.54 లక్షల లోన్ తీసుకున్న నిందితుడు ప్రసాద్..!
- రూ.25 లక్షల అప్పుతో ఉచ్చులో బాధితులు..రూ.54.24 లక్షల హోం లోన్..!
- ఖమ్మంలో ప్రధాన నిందితుడు అరెస్ట్.. పరారీలో మరొకరు..
- దుండిగల్ పోలీస్ స్టేషన్‌లోనూ కేసులు నమోదు అయినట్లు సమాచారం..




## బ్యాంకు రికవరీ సిబ్బందితో.. వెలుగులోకి వచ్చిన మోసం..

మనుషుల్లో మానవత్వం నశించింది.. ఈజీ మనీకి అలవాటు పడి, మోసాలు చేసైనా..! డబ్బు సంపాదనే ధ్యేయంగా, కేటుగాళ్ళు మన మధ్యనే తిరుతున్నారు.. తస్మాత్ జాగ్రత్త.. తమ కూతురు వివాహం పెట్టుకున్న ఓ దంపతుల, చేతిలో చిల్లిగవ్వ కూడా లేదు.. తమకంటూ ఉన్నది ఓ ప్లాట్ మాత్రమే.. అదే సమయంలో ఖమ్మం జిల్లాకు చెందిన బానోత్ ప్రసాద్ రావు(37), ఆ కుటుంబం అవసరాన్ని పసిగట్టాడు.. ఇంకేముంది, అమాయక దంపతులను నమ్మించాడు.. మొదట రూ.25 లక్షలు అప్పుగా ఇప్పించాడు.. డబ్బులకు సెక్యూరిటీ కింద, ప్లాటు ఒరిజినల్ పత్రాలను తీసుకున్నాడు.. అప్పుడే నిందితునిలో ఓ దురాలోచన వచ్చింది.. ఎలాంటి మోసం చేసినా, ఆ దంపతులు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నట్టు తెలుసు కున్నాడు.. తనకా పెట్టుకున్న ఫ్లాట్‌ను తన పేరుమీద, అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు..
దుండిగల్, పెన్ పవర్, జూన్ 22:



బానోత్ ప్రసాద రావు.. నిందితుడు..

# అమాయక దంపతుల ఫ్లాట్ కాజేసి..! రూ.54 లక్షల బ్యాంకు లోన్

- బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు..! సోమవారం రిమాండ్‌కి తరలింపు..
- మూడు రోజుల క్రితం ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు..
- పరారీలో ఉన్న మరో నిందితుని కోసం గాలింపు చర్యలు..

ఇతరుల ఆస్తిని తాకట్టు పెట్టి రూ.54 లక్షలకు పైగా బ్యాంకు రుణం పొందిన మోసపూరిత ఘటనలో, ప్రధాన నిందితుడిని బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఖమ్మం జిల్లాకు చెందిన బానోత్ ప్రసాద్ రావు (37) లోన్ ఏజెంట్ (డీఎస్ఏ)గా పనిచేస్తున్నాడు. నిజాంపేట్‌కు చెందిన రాపర్తి మనోహర్, గౌరి దంపతులు తమ కుమార్తె వివాహ ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్నాడు.. మొదట బాధితులకు రూ.25 లక్షలు అప్పుగా ఇచ్చిన నిందితుడు, భద్రత పేరుతో వారి ఫ్లాట్‌కు సంబంధించిన అసలు పత్రాలను తీసుకున్నాడు.. అనంతరం డబ్బులు ఇవ్వాలని, బెదిరింపులకు పాల్పడి ఆ ఫ్లాట్‌ను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పోలీసుల విచారణలో చెప్పినట్లు తెలిపారు.. ఆ తర్వాత ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో చేతులు కలిపి, సంబంధిత ఫ్లాట్‌ను, అతని పేరు మీదకు బదిలీ చేశాడు.. ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ.54,24,000 హోమ్ లోన్ మంజూరు చేయించుకున్నాడు. ఆ మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది..

ఈ ఏడాది జనవరి నెలలో బ్యాంకు రికవరీ సిబ్బంది బాధితుల వద్దకు రావడంతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. బాధితుల ఫిర్యాదు మేరకు బాచుపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎస్‌హెచ్ఓ) ఇన్‌స్పెక్టర్ సి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. పై అధికారుల ఆదేశాలతో ఆదేశాల మేరకు సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.సాయి విజ్ఞేష్, సిబ్బంది ప్రత్యేక దర్యాప్తు నిర్వహించి జూన్ 19న ఖమ్మంలో నిందితుడిని అరెస్ట్ చేశారు.. విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.. అతని వద్ద నుంచి 'వన్‌ప్లస్ ఓపెన్' మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. నిందితుడిపై ఇటీవల దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ, ఇదే నిందితులపై ఇలాంటి కేసు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో జైలుకు తరలించారు.. ఈ కేసులో పరారీలో ఉన్న ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇలాంటి మోసాలకు గురైన వారు ఎవరైనా ఉంటే ధైర్యంగా ముందుకు వచ్చి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు..

---




సీఎం రేవంత్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావుపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్‌లో తిరగనివ్వబోమని ఎమ్మెల్యే కేపీ వివేకానందకు కూన శ్రీశైలం గౌడ్ హెచ్చరించారు.. భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ వివేకానందేనని ఆరోపించిన కూన, ప్రభుత్వ భూముల వ్యవహారాల్లో ఆయన పాత్రపై తీవ్ర విమర్శలు గుప్పించారు.. కమ్యూనిస్టు పార్టీ మినహా, దాదాపు అన్ని పార్టీలను మార్చిన రాజకీయ నాయకుడు వివేక్ అని అన్నాడు.. టీడీపీలో గెలిచి అదే పార్టీని బేరం పెట్టారని విమర్శించారు.. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కుత్బుల్లాపూర్‌లో చెప్పుకోదగిన అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.. తన హయాంలో 60 రేషన్ షాపులు, 400 అంగన్‌వాడీ ఉద్యోగాలు, 25 వేల ఇళ్ల పట్టాలు, 45 వేల రేషన్ కార్డులు మంజూరు చేశామని కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.."నేను చేసిన అభివృద్ధిపై ప్రజల ముందు చర్చకు సిద్ధం.. మీరు చేసిన పనులు చెప్పడానికి సిద్ధమేనా..?" అంటూ వివేకానందకు బహిరంగ సవాల్ విసిరారు కూనా శ్రీశైలం గౌడ్.. కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జూన్ 22:

# వివేకానంద..! రేవంత్‌రెడ్డిపై నోరుజారితే సహించం

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందపై.. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఫైర్..
- వివేక్‌కు దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్..!

కుత్బుల్లాపూర్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్యే కేపీ వివేకానందపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు.. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్యే వివేకానందను "భూ కబ్జాలకు కేరాఫ్ అడ్రస్"గా పేర్కొంటూ, తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయ స్వార్థం కోసం దాదాపు అన్ని పార్టీలను మారిన ఏకైక వ్యక్తి వివేకానందేనని విమర్శించారు.. టీడీపీలో గెలిచి అదే పార్టీని బేరం పెట్టిన వ్యక్తి వివేకానంద అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. కమ్యూనిస్టు పార్టీ మినహా దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లో పనిచేసిన చరిత్ర ఎమ్మెల్యే కే.పీ.వివేక్‌ది అంటూ ఎద్దేవా చేశారు..

## హ్యాట్రిక్ చెప్పుకోవడానికే..అభివృద్ధి నిల్..

మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెప్పుకోదగ్గ అభివృద్ధి చేయలేదని కూన ఆరోపించారు..గతంలోనూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు వేలాది ఇళ్లు అందించామని, సంక్షేమ పథకాలను విస్తృతంగా అమలు చేశామని పేర్కొన్నారు. అయితే వివేకానంద ప్రాతినిధ్యం వహించిన కాలంలో అభివృద్ధి కనిపించలేదని విమర్శించారు.. కుత్బుల్లాపూర్‌లోని ప్రభుత్వ భూములను మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు అమ్మించిన ఘనత కూడా వివేకానందకే దక్కుతుందని ఆరోపించారు. అలాగే మైనంపల్లి హనుమంతరావు గురించి మాట్లాడే నైతిక హక్కు కూడా ఆయనకు లేదన్నారు..

## ఎమ్మెల్యే వివేకానందకు బహిరంగ సవాల్..

తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 60 రేషన్ దుకాణాలతో పాటు, 200 మంది అంగన్‌వాడీ టీచర్లు, 200 మంది ఆయాలను నియమించామని కూనా శ్రీశైలం గౌడ్ తెలిపారు.. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ గృహ పథకాల ద్వారా వేలాది పేదల కుటుంబాలకు ఇళ్లు అందించడంతో పాటు 25 వేల ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు.. అదేవిధంగా 45 వేల రేషన్ కార్డులు మంజూరు చేయించామని, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేశామని వివరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానందకు కూన శ్రీశైలం గౌడ్ బహిరంగ సవాల్ విసిరారు.. నేను చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటి వివరాలను ప్రజల ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నానని. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మీరు కుత్బుల్లాపూర్‌కు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని. ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ చేశారు




కూనా శ్రీశైలంగౌడ్.. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే..

## ఆ గ్రామంలో 15 మంది మృతి మిస్టరీ

**కరీంనగర్, జూన్ 22, పెన్ పవర్:** పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలో వరుస మరణాలు గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. గత రెండు నెలల వ్యవధిలో వివిధ కారణాలతో దాదాపు 15 మంది మృతి చెందడంతో గ్రామంలో ఏదో అపశకునం జరుగుతోందనే భావన ప్రజల్లో బలపడింది. ఒకరి దశదిన కర్మ పూర్తికాకముందే మరో మరణం చోటుచేసుకోవడం, అదే సమయంలో వర్షాలు కూడా కురవకపోవడంతో గ్రామస్తులు మరింత ఆందోళన చెందుతున్నారు.వరుస మరణాలతో వణికిపోతున్న గ్రామం..పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్ మండలం ఉషన్నపల్లి గ్రామంలో వరుస మరణాలు గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేశాయి. గత రెండు నెలల వ్యవధిలో వివిధ కారణాలతో దాదాపు 15 మంది మృతి చెందడంతో గ్రామంలో ఏదో అపశకునం జరుగుతోందనే భావన ప్రజల్లో బలపడింది. ఒకరి దశదిన కర్మ పూర్తికాకముందే మరో మరణం చోటుచేసుకోవడం, అదే సమయంలో వర్షాలు కూడా కురవకపోవడంతో గ్రామస్తులు మరింత ఆందోళన చెందుతున్నారు. గ్రామ పూజారి సూచన మేరకు గ్రామస్థులు ప్రత్యేకంగా వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున సూర్యోదయానికి ముందే ఇళ్లకు తాళాలు వేసి, గ్రామాన్ని పూర్తిగా ఖాళీ చేసి పొలిమేరల వైపు వెళ్లిపోయారు. గ్రామంలో ఎక్కడా పొయ్యి వెలిగించకుండా, దుకాణాలు కూడా మూసివేసి, ఊరంతా ఒకేచోట చేరి వంటలు చేసుకుని వనభోజనాలు నిర్వహించారుస్థానికుల నమ్మకం ప్రకారం, గ్రామానికి ఏదో కీడు లేదా పీడ పట్టిందని, ఇలా గ్రామాన్ని తాత్కాలికంగా ఖాళీ చేసి ప్రత్యేక పూజలు, వనభోజనాలు నిర్వహిస్తే ఆ దోషం తొలగిపోతుందని భావిస్తున్నారు. సూర్యాస్తమయం అయిన తర్వాతే తిరిగి గ్రామంలోకి అడుగుపెట్టారు. ఇలా చేయడం వల్ల వరుస మరణాలు ఆగిపోతాయని, గ్రామానికి శాంతి చేకూరుతుందని వారు విశ్వసిస్తున్నారు.అయితే ఆధునిక సాంకేతిక యుగంలో కూడా ఇలాంటి మూఢనమ్మకాలను ప్రజలు విశ్వసించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామంలో జరిగిన మరణాలకు గల అసలు కారణాలను వైద్యపరంగా, సామాజికంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.గ్రామ ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు అధికారులు స్పందించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది

## మైనంపల్లితో డైరక్ట్ ఫైటేనా...

**రంగారెడ్డి , జూన్ 22, పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో మల్కాజ్‌గిరి వేదికగా అధికార కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు, ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య గత మూడు రోజులుగా సాగుతున్న మాటల యుద్ధంలో కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నేతలు దాడులకు పాల్పడుతున్నారంటూ, మైనంపల్లి హన్మంతరావు క్షేత్రస్థాయిలో రౌడీయిజం చేస్తున్నారంటూ కేటీఆర్ తీవ్రమైన ఆరోపణలు చేయడమే ఈ తాజా దుమారానికి ప్రధాన కారణమైంది. ఈ వ్యాఖ్యలపై మైనంపల్లి అంతే స్థాయిలో విరుచుకుపడటంతో ఇరు పార్టీల మధ్య పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది.ఈ వివాదంపై మైనంపల్లి హన్మంతరావు తీవ్రంగా స్పందిస్తూ కేటీఆర్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. రాజకీయాల్లో రౌడీయిజం చేసింది ఎవరు, భూకబ్జాలకు పాల్పడింది ఎవరో మల్కాజ్‌గిరి ప్రజలందరికీ బాగా తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో మాట్లాడి, ఇప్పుడు ప్రతిపక్షంలోకి రాగానే తప్పుడు ఆరోపణలు చేయడం కేటీఆర్ నైజం అంటూ ఆయన ధ్వజమెత్తారు. తన నియోజకవర్గ పరిధిలో తానెప్పుడూ ప్రజాపక్షానే ఉన్నానని, కేటీఆర్ లాంటి వాళ్లు ఎన్ని విమర్శలు చేసినా భయపడే ప్రసక్తే లేదని మైనంపల్లి స్పష్టం చేశారు.అటు బీఆర్ఎస్ శ్రేణులు కూడా మైనంపల్లి వైఖరిని తప్పుబడుతూ కేటీఆర్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నాయి. గత మూడు రోజులుగా సోషల్ మీడియా మరియు ప్రెస్ మీట్ల ద్వారా ఇరువర్గాలు పాత గుట్టుమట్లను, వ్యక్తిగత విమర్శలను తెరపైకి తెస్తూ సవాల్స్ విసురుకుంటున్నారు. గత ఎన్నికల సమయంలో టికెట్ల కేటాయింపు దగ్గర మొదలైన వీరి అంతర్గత శత్రుత్వం.. ఇప్పుడు నియోజకవర్గంలో ఆధిపత్య పోరుగా రూపాంతరం చెందింది. తనకూ తన కుమారుడికి టిక్కెట్ అడిగారు మైనంపల్లి. కానీ మైనంపల్లికి మాత్రమే టిక్కెట్ ఇచ్చారు కేసీఆర్. కాంగ్రెస్ రెండు టిక్కెట్లు ఇవ్వడంతో ఆ పార్టీలో చేరిపోయారు. హరీష్ పై తీవ్ర ఆరోపణలు చేశారు.ప్రస్తుతం మల్కాజ్‌గిరి పరిధిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కేడర్ల మధ్య ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ వాతావరణం నెలకొంది. కేటీఆర్ చేసిన రౌడీయిజం కామెంట్స్ రాజకీయంగా తమను డిఫెన్స్‌లో పడేసే వ్యూహంలో భాగమేనని గ్రహించిన మైనంపల్లి.. దాన్ని తిప్పికొట్టేలా క్షేత్రస్థాయిలో తన పట్టును నిరూపించుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇంటర్నెట్ వ్యాప్తంగా క్లిక్‌లు సాధిస్తున్న ఈ పొలిటికల్ వార్ రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపులు తిరుగుతుందో చూడాలి.

## డి-కంజెషన్ గా ఐటీ కారిడార్

**హైదరాబాద్ , జూన్ 22, పెన్ పవర్:** హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్, ఐటీ రంగాలు అనగానే అందరికీ గుర్తొచ్చే గచ్చిబౌలి, మాదాపూర్, కోకాపేట వంటి పశ్చిమ ప్రాంతాలపై రోజురోజుకూ అదనపు భారం పెరుగుతోంది. ట్రాఫిక్ సమస్యలు, ల్యాండ్ కొరత, విపరీతంగా పెరిగిన ధరల నేపథ్యంలో.. ఈ ఐటీ కారిడార్‌ను డి-కంజెషన్ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక పక్కా మాస్టర్ ప్లాన్‌ను అమల్లోకి తెచ్చింది. నగర సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా తూర్పున ఉన్న ఉప్పల్, ఉత్తరాన ఉన్న కొంపల్లి జోన్లను తదుపరి గ్రోత్ ఇంజన్లుగా మారుస్తూ.. అక్కడ కమర్షియల్, ఐటీ మరియు రియల్ ఎస్టేట్ రంగాన్ని వేగంగా ప్రోత్సహిస్తోంది.పశ్చిమ ప్రాంతానికి పరిమితమైన ఐటీ రంగాన్ని నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం ఈ జోన్లలో ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తోంది. ఉప్పల్, మేడ్చల్-కొంపల్లి పరిసరాల్లో కొత్తగా ఐటీ కంపెనీలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు పన్ను మినహాయింపులు, రాయితీ ధరలకే స్థలాలు, కరెంట్ ఛార్జీలలో వెసులుబాటు కల్పిస్తున్నారు. ఇప్పటికే ఉప్పల్‌లో అత్యాధునిక ఐటీ టవర్లు అందుబాటులోకి రాగా, కొంపల్లి కారిడార్‌లో కూడా లగ్జరీ గేటెడ్ ఆఫీస్ స్పేస్‌ల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. దీనివల్ల రాబోయే రోజుల్లో లక్షలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఈ ప్రాంతాల వైపు మళ్లనున్నారుఐటీ కంపెనీల రాకతో ఉప్పల్-పోచారం బెల్ట్, కొంపల్లి-గుండ్లపోచంపల్లి ఏరియాల్లో నివాస గృహాలకు డిమాండ్ ఒక్కసారిగా పుంజుకుంది. పశ్చిమ హైదరాబాద్‌తో పోలిస్తే ఇక్కడ భూముల ధరలు సామాన్య, మధ్యతరగతి ఐటీ ఉద్యోగులకు అందుబాటులో ఉండటం ఒక పెద్ద సానుకూల అంశం. దీనిని క్యాష్ చేసుకునేందుకు అగ్రశ్రేణి నిర్మాణ సంస్థలు ఈ జోన్లలో భారీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లు, విల్లా ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నాయి. ముఖ్యంగా కొంపల్లి వైపు పచ్చదనం, విశాలమైన రోడ్లు ఉండటంతో కుటుంబాలతో నివసించాలనుకునే వారికి ఇది బెస్ట్ చాయిస్‌గా మారుతోంది.ఈ రెండు జోన్ల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు అదనపు బలాన్ని ఇస్తున్నాయి. ఉప్పల్ ప్రాంతానికి ఇప్పటికే మెట్రో రైలు కనెక్టివిటీ ఉండటంతో పాటు ఈసీఐఎల్, ఘటకేసర్ వైపు రెండో ఫేజ్ మెట్రో లైన్ల విస్తరణ ప్రతిపాదనలు ఉన్నాయి. మరోవైపు కొంపల్లి నేరుగా జాతీయ రహదారితో పాటు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్‌లకు అనుసంధానమై ఉండటంతో ఎయిర్‌పోర్టుకు, ఐటీ కారిడార్‌కు ప్రయాణం సులువుగా మారింది. మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం చూపిస్తున్న ఈ వేగం.. ఉప్పల్, కొంపల్లి ప్రాంతాలను రాబోయే మూడేళ్లలో హైదరాబాద్ రియాల్టీ మార్కెట్లోనే అత్యంత లాభదాయకమైన ఇన్వెస్ట్‌మెంట్ గమ్యస్థానాలుగా మార్చబోతోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## డైట్ కాలేజీల్లో 86 లెక్చరర్ల పోస్టులకు నోటిఫికేషన్

**హైదరాబాద్ , జూన్ 22, పెన్ పవర్: :** తెలంగాణలోని సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పలు శాఖల్లోని పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది. ఈక్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) వరుస నోటిఫికేషన్లు విడుదల చేస్తోంది. తాజాగా.. మరో నోటిఫికేషన్ విడుదలైంది. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థల్లో (డైట్ కాలేజీలు) ఖాళీగా ఉన్న 86 లెక్చరర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. ఇందులో 23 సీనియర్ లెక్చరర్ పోస్టులు, 63 లెక్చరర్ పోస్టులు ఉన్నాయి.నోటిఫికేషన్‌లో ప్రకటించిన వివరాల ప్రకారం.. ఆయా పోస్టులకు ఈనెల 24వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రారంభం కానుండగా.. జులై 29వ తేదీ సాయంత్రం 5గంటల వరకు దరఖాస్తు చేసుకునేందుకు టీజీపీఎస్సీ గడువు ఇచ్చింది. పరీక్షకు వారం రోజుల ముందు హాల్ టికెట్లను వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని కమిషన్ తెలిపింది. నవంబర్ నెలలో రాత పరీక్షలు (ఆబ్జెక్టివ్ టైప్) నిర్వహించే అవకాశం ఉందని ప్రకటించింది.మొత్తం 19 కేటగిరీల్లో ఈ 86 ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటిలో లెక్చరర్ పోస్టులు 23, ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ లెక్చరర్ల పోస్టులు 16 ఉన్నాయి. తెలుగులో 8, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ స్టడీస్ సబ్జెక్టుల్లో మూడు చొప్పున పోస్టులు ఉన్నాయి. అదేవిధంగా ఎడ్యుకేషన్ విభాగంలో రెండు ఖాళీలు ఉన్నాయి. ఇక ఉర్దూ మీడియం కేటగిరిలో ఎడ్యుకేషన్ నాలుగు, మ్యాథ్స్ రెండు, సైన్స్ రెండు, సోషల్ రెండు, ఉర్దూ లాంగ్వేజ్ ఒక పోస్టును భర్తీ చేయనున్నారు. వీటితోపాటు సైకాలజీ, ఆర్ట్ ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టుల్లో మూడేసి పోస్టులు.. ప్లానింగ్ అండ్ స్టాటిస్టిక్స్, ఎడ్యుకేషన్ టెక్నాలజీ విభాగాల్లో రెండేసి ఖాళీలతో పాటు ఫిలాసఫీ సబ్జెక్టులో ఒక పోస్టును ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయబోతున్నారు.ఈ పోస్టులకు సంబంధించి నవంబర్ నెలలో రాత పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. ఎగ్జామ్ మొత్తం 450 మార్కులకు ఉంటుంది. పేపర్ -1 (జనరల్ స్టడీస్) 150 మార్కులకు, పేపర్-2 (సబ్జెక్ట్ నాలెడ్జ్) 300 మార్కులకు ఉంటుంది. మరిన్ని వివరాల కోసం ష్ష్ష్.ౌస్రరజూంం.ౌ.స్రశీఙ.అఅ ను చూడాలని టీజీపీఎస్సీ సూచించింది. దరఖాస్తు చేసుకునే వారు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా వన్ టైం రిజిస్ట్రేషన్ ఐడీతో లాగిన్ అయ్యి అప్లయ్ చేయాలని, అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ. వెయ్యి, ఎగ్జామ్ ఫీజు రూ.120 చెల్లించాలని టీజీపీఎస్సీ నోటిఫికేషన్ లో పేర్కొంది.

# బీజేపీ ప్లాన్ గా జనసేన

**హైదరాబాద్ , జూన్ 22, పెన్ పవర్:** తెలంగాణలో జనసేనను మరింత యాక్టివ్ చేశారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ వెనుక బిజెపి ఉందన్నది ఒక అనుమానం. ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన సమయంలో చంద్రబాబుతో పాటు పవన్ ఇంటికి వెళ్లారు. అటు తరువాతనే పవన్ తెలంగాణ పాలిటిక్స్ లో యాక్టివ్ అయ్యారు. అందుకే పవన్ వెనుక బిజెపి ఉందన్న అనుమానం ఎక్కువమందిలో ఉంది. పైగా ఇటీవల జరిగిన పరిణామాలు చాలా వేగంగా ఉన్నాయి. ఒకదానికొకటి సింక్ అవుతున్నాయి. అయితే తెలంగాణలో చంద్రబాబు స్లో అయ్యారు. పవన్ కళ్యాణ్ దూకుడు పెంచుతున్నారు. ఇదంతా వ్యూహాత్మక మా అన్న అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే తెలంగాణ సమాజంలో చంద్రబాబును వ్యతిరేకిగా చూపించారు. అందుకే ఆయన సైలెంట్ గా ఉంటేనే తెలంగాణ రాజకీయాల్లో రాణించగలరు. అదే పవన్ దూకుడుగా వ్యవహరిస్తే... మంచి పొలిటికల్ మైలేజ్ వస్తుందన్నది ఒక అంచనాపవన్ కళ్యాణ్ కు మంచి క్లీన్ ఇమేజ్ ఉంది. ఆపై సినీ చరిష్మ కూడా ఉంది. లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ఆరాధించేవారు ఉన్నారు. సినీ పరిశ్రమ అండదండలు ఉన్నాయి. ఈ పరిస్థితులన్నీ ఆయనకు తెలంగాణలో కలిసి వచ్చే అంశాలు. వచ్చే ఎన్నికల్లో బిజెపి తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు చేయని ప్రయత్నం అంటూ లేదు. అందుకే ఒకవైపు పవన్ ద్వారా ఆయన పార్టీని బలోపేతం చేయిస్తూనే.. బిజెపి సైతం బలపడుతూనే.. ఎన్నికల చివరి నిమిషంలో టిడిపి సహకారం తీసుకొని అధికారంలోకి రావాలన్నది బిజెపి ప్రణాళికగా తెలుస్తోంది. ఈ సైలెంట్ వ్యూహంతో భారీ ప్రణాళిక వేసింది బిజెపి.ఏపీ మాదిరిగా సుదీర్ఘకాలం తెలంగాణలో సైతం రాజకీయం చేసి రాణించాలనుకుంటున్నారు పవన్. తనకంటూ ఒక ప్రత్యేక ఓటు బ్యాంకు ను క్రియేట్ చేసి.. ఏపీ మాదిరిగా పొత్తులతో ముందుకు వెళ్లి మంచి విజయాన్ని అందుకోవాలని పవన్ కళ్యాణ్ ఆలోచన. అయితే ప్రధాని పర్యటన తరువాత పవన్ వైఖరిలో మార్పు రావడానికి గమనించాయి తెలంగాణ పార్టీలు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

# రేవంత్ రీవెంజ్ అంటే ఇంతేనా

# ఎస్ బీఐకి చుక్కలు చూపిస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 22, పెన్ పవర్:**

హైదరాబాద్‌లోని అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్ రాయదుర్గం భూముల వ్యవహారం ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వానికి, దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు మధ్య వివాదానికి దారితీసింది. రాయదుర్గం పరిధిలోని వివాదాస్పద భూమి విషయంలో ఎస్‌బీఐ ఏకపక్షంగా హైకోర్టును ఆశ్రయించడంపై తెలంగాణ సర్కార్ తీవ్ర కినుక వహించింది. సమాచారాన్ని ముందే ఇచ్చి వేలం వేసినప్పటికీ.. చివరకు ఎస్‌బీఐ ఈ వ్యవహారాన్ని వివాదాస్పదం చేయడంపై ప్రభుత్వ వర్గాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. కావాలనే ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా బ్యాంక్ యాజమాన్యం వ్యవహరించిందనే భావన అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది.ఈ వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నించింది. రాయదుర్గం ల్యాండ్‌కు ప్రత్యామ్నాయంగా వేరే చోట అంతే విలువైన భూమిని కేటాయిస్తామని ఎస్‌బీఐకి స్పష్టమైన హామీ ఇచ్చింది. అయినప్పటికీ, ప్రభుత్వ ప్రతిపాదనలను పక్కనబెట్టి నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ద్వారా ఎస్‌బీఐ తమ పరువు తీసిందని తెలంగాణ సర్కార్ ఫైర్ మీద ఉంది. ఈ ల్యాండ్ డిస్ప్యూట్‌లో బ్యాంక్ వైపు నుంచే లోపాలు ఉన్నప్పటికీ, తప్పు మొత్తాన్ని ప్రభుత్వంపైకి నెట్టేలా కోర్టు మెట్లు ఎక్కడం వెనుక రాజకీయ కోణాలు కూడా ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎస్‌బీఐ అనుసరించిన ఈ మొండి వైఖరిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తమను ఇబ్బంది పెట్టిన బ్యాంకుతో ఇకపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించకూడదని గట్టిగా డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని రకాల బ్యాంకింగ్ వ్యవహారాలను, డిపాజిట్లను ఎస్‌బీఐ నుంచి ఇతర జాతీయ, ప్రైవేట్ బ్యాంకులకు తక్షణమే తరలించాలని ఆర్థిక శాఖ సమాలోచనలు చేస్తోంది. వివిధ సంక్షేమ పథకాల నిధులు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాల ఖాతాలు, వివిధ కార్పొరేషన్ల అకౌంట్లను వేరే బ్యాంకులకు బదిలీ చేసే ప్రక్రియకు సర్కార్ గ్రౌండ్ వర్క్ సిద్ధం చేస్తోందని సమాచారం.ఒకవేళ తెలంగాణ ప్రభుత్వం అనుకున్నట్లుగా ఎస్‌బీఐతో ఉన్న ఆర్థిక బంధాలన్నింటినీ పూర్తిగా కట్ చేసుకుంటే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇది కోలుకోలేని భారీ బిజినెస్ షాక్ కానుంది. తెలంగాణ వంటి పెద్ద రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రోజువారీ లావాదేవీలు, వేల కోట్ల రూపాయల ప్రభుత్వ డిపాజిట్లు, పన్నుల వసూళ్ల అకౌంట్లు చేజారితే బ్యాంక్ టర్నోవర్‌పై ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం రాయదుర్గం భూమి పంతానికి పోయి, ప్రభుత్వంతో సత్సంబంధాలను పాడుచేసుకోవడం వల్ల ఎస్‌బీఐ చాలా పెద్ద ఎత్తున వ్యాపారాన్ని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.ప్రభుత్వ వర్గాల కథనం ప్రకారం.. 2010లో అప్పటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వం రాయదుర్గం సర్వే నెం. 83/1లో దాదాపు 5 ఎకరాల స్థలాన్ని అప్పటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కు కేవలం రూ. 13.33 కోట్లకు కేటాయించింది. అయితే, 16 ఏళ్లు గడుస్తున్నా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో నిబంధనల ప్రకారం తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆ కేటాయింపును రద్దు చేసి అసెట్ మోనటైజేషన్ కింద వేలానికి పెట్టింది. ఈ



క్రమంలోనే ఎస్బీఐ ఉన్నతాధికారులతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం ఒస్మాన్‌నగర్ లేదా గండిపేట్ పరిసరాల్లో రూ. 500 కోట్ల విలువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని ఆఫర్ చేసింది. దీనికి బ్యాంక్ ప్రతినిధులు మౌఖికంగా అంగీకరించి, స్థలాన్ని పరిశీలించిన తర్వాత కూడా.. హఠాత్తుగా హైకోర్టును ఆశ్రయించడం వెనుక కేవలం న్యాయపరమైన కారణాలు లేవని, దీని వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తుల ఒత్తిళ్లు ఉన్నాయని ఇంటెలిజెన్స్ నివేదికలు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం.ఈ వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి.. తన ఢిల్లీ పర్యటనలో ఈ రాజకీయ కుట్ర కోణాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఎస్బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ఉద్దేశపూర్వకంగానే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను, ఆదాయ వనరులను దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకుంటున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వయంగా ఫిర్యాదు చేయనున్నట్లు సచివాలయ వర్గాలు వెల్లడించాయి. అయితే ఆయన స్వయంగా ఈ నిర్ణయం తీసుకుని ఉండరని.. ఖచ్చితంగా ఓ పెద్ద తలకాయ ఆయనను ప్రభావితం చేసిందని ప్రభుత్వం నమ్ముతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అవసరమైన నిధుల సమీకరణ కోసం చేపట్టిన భూముల వేలాన్ని అడ్డుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరచాలనే కుట్ర ఇందులో స్పష్టంగా కనిపిస్తోందని ప్రభుత్వం కేంద్రానికి సమర్పించబోయే నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది.

**బెయిల్ ఫిక్సింగ్ ...**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందంటూ సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో ఒక వర్గం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ఎదుర్కొంటున్న పోక్సో కేసు అత్యంత సున్నితమైనది. గత నెల రోజులుగా ఆయన చర్లపల్లి జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా మల్కాజ్‌గిరి ప్రత్యేక పోక్సో కోర్టు ఆయనకు తన బిబిఏ చివరి ఏడాది పరీక్షలు రాసుకోవడానికి కేవలం వారం రోజుల పాటు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.సాధారణంగా ఏ నిందితుడికైనా పరీక్షలు లేదా అత్యవసరాల దృష్ట్యా కోర్టులు ఇలాంటి తాత్కాలిక ఉపశమనం ఇవ్వడం న్యాయ ప్రక్రియలో ఒక భాగం. దీనికి ప్రభుత్వానికి లేదా ముఖ్యమంత్రికి ముడిపెట్టడం పూర్తిగా రాజకీయ ప్రేరేపితంగా కనిపిస్తుంది. సైబరాబాద్ పోలీసులు ఈ కేసులో చట్టపరమైన దర్యాప్తును ఎక్కడా ఆపలేదు. నిందితుడు ఎల్లకాలం జైల్లోనే ఉండాలనే వాదన న్యాయ విరుద్ధం కాబట్టి, బెయిల్ రావడాన్ని రేవంత్ రెడ్డి ఖాతాలో వేయడం కేవలం రాజకీయ బురదజల్లే వ్యూహమే తప్ప ఇందులో వాస్తవం లేదు.ఇక ఫార్ములా-ఇ రేస్ నిధుల దుర్వినియోగం కేసులో కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగిసింది. రూ. 55 కోట్ల నిధుల బదిలీకి సంబంధించి ఏసీబీ ఇప్పటికే కోర్టులో బలమైన చార్జ్‌షీట్ దాఖలు చేసింది . జూలై 31న కోర్టుకు హాజరుకావాలని సమన్లు కూడా జారీ అయ్యాయి. ఒకానొక దశలో కేటీఆర్ అరెస్టు ఖాయమనే ప్రచారం జరిగి, బీఆర్ఎస్ శ్రేణులు ఆయన నివాసం వద్ద మోహరించిన రోజులు కూడా ఉన్నాయి. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేటీఆర్‌ను అరెస్టు చేయలేదు. ఆయనను అరెస్టు చేయకుండా ఎలాంటి లీగల్ ప్రొటెక్షన్ లేదు. సుప్రీంకోర్టునూ ఆయనకు రిలీఫ్ రాలేదు. అయినా అరెస్టు చేయలేదుంటే.. కేటీఆర్, రేవంత్ మధ్య ఒప్పందం ఉన్నట్లా?బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎక్కడేం జరిగినా చట్టప్రకారం జరిగిపోయే వాటికి కూడా.. రేవంత్ కు ముడిపెట్టేస్తున్నారు. అదే తమ విషయంలో మాత్రం రివర్స్ లో ఆలోచిస్తున్నారు. ఇలా రేవంత్ ను సెంటరాఫ్ ఎట్రాక్షన్ చేయడం వల్ల ఆయనకే రాజకీయంగా లాభం కలుగుతుంది. కానీ బీఆర్ఎస్ ఈ విషయాన్ని అర్థం చేసుకోలేకపోతోంది.

# నీతుబాయికి బుల్డోజర్ ట్రీట్ మెంట్

**హైదరాబాద్ , జూన్ 22, పెన్ పవర్:**

తెలంగాణలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. దీంతో భారీ ఆపరేషన్లు ఈగల్ టీఎం చేపట్టి.. డ్రగ్స్ ముఠాల ఆటకట్టిస్తోంది. తాజాగా హైదరాబాద్‌లో ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో గంజాయి మాఫియాపై ఫోకస్ పెట్టింది. ఈ దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన లేడీ డాన్ నీతూ బాయి ఆటకట్టించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఆమె ఇంటి ముందు నిర్మాణం కూల్చివేసింది.ఐటీ కారిడార్ కేంద్రంగా గంజాయి, డ్రగ్స్ అమ్ముతూ తెలంగాణ పోలీసులు , ఎక్సైజ్ అధికారులకు సవాల్ విసురుతోన్న ధూల్ పేట్‌కు చెందిన లేడీ డాన్ నీతూబాయి ఆటకట్టించాలని నిర్ణయించుకున్నారు. దీంతో ఆమె నివాసంపై బుల్డోజర్ అస్త్రాన్ని అధికారులు ప్రయోగించారు. నానక్‌రాంగూడ లోథాబస్తీలో తన ఇంటి ముందు ఆక్రమించి నిర్మించిన కిరాణా షాపు, రేకుల షెడ్డును శనివారం జేసీబీలతో కూల్చి వేశారు. ఈ కిరాణా కొట్టు మాటున నిందితురాలు గంజాయి విక్రయాలు గుట్టుగా సాగిస్తోంది. ఆమె 20కిపైగా గంజాయి అమ్మకం కేసుల్లో నిందితురాలిగా ఉంది.ఈ నేపథ్యంలో తెలంగాణ ఈగల్ టీమ్ నీతూబాయిపై నిఘా పెట్టి... పలుమార్లు ఆకస్మిక దాడులు చేస్తోంది. గతవారం ఈ డాన్ ఇంటిపై నిర్వహించిన మెరుపు దాడుల్లో 47 మంది వినియోగదారులు పట్టుబడ్డారు. కానీ, ఆమె మాత్రం తప్పించుకుంది. అప్పటి నుంచి ఆమె అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. గంజాయి అమ్మకానికి కిరాణా కొట్టునే కేంద్రంగా చేసుకున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఆ దుకాణం రోడ్డును ఆక్రమించి కట్టడంతో దాన్ని కూలగొట్టారు. సమీపంలోని మరికొందరు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలనూ కూడా తొలగించారు. ఈ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.నీతూ బాయి దాదాపు పదేళ్లుగా నానక్‌రామ్‌గూడలోని తన ఇంటినే గంజాయి అడ్డాగా మార్చి, కుటుంబ సభ్యులతో కలిసి వ్యాపారం చేస్తోంది. ఆమెపై 2017 నుంచి 2024 వరకు ఎన్డీపీఎస్, ఎక్సైజ్ చట్టాల కింద దాదాపు 20 కేసులు నమోదుకావడం గమనార్హం. పలుసార్లు అరెస్టై జైలుకెళ్లినా ఆమె మాత్రం దందా ఆపలేదని పోలీసులు తెలిపారు. 2023లో ఓ భారీ గంజాయి రాకెట్ బయటపడగా.. ఆ కేసులో నీతూబాయిని అరెస్టు చేసి రూ.40.30 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, 16 బ్యాంకు ఖాతాల్లో ఏకంగా రూ.1.53 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆమెకు చెందిన దాదాపు రూ.2 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు. ఆమె నివాసంపై 2024లో దాడులు చేసినప్పుడు భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. అయినాకానీ, ఐటీ కారిడార్లలో వ్యాపారం కొనసాగిస్తూ.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు పెద్ద ఎత్తున గంజాయి సరఫరా చేస్తోంది.ధూల్‌పేట్‌కు చెందిన నీతూబాయి కుటుంబం మొత్తం గుడుంబా వ్యాపారం చేసేది. కానీ, తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో గుడుంబా తయారీ, విక్రయాలపై పూర్తిగా నిషేధం విధించడంతో గంజాయి దందా మొదలుపెట్టింది.

# ఎమ్మెల్సీ కాలేజీల్లో అన్నీ లోపాలే

**గుంటూరు, జూన్ 22, పెన్ పవర్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తనయుడు చైర్మన్‌గా వ్యవహరిస్తున్న కృష్ణ చైతన్య విద్యాసంస్థల పై విద్యాశాఖ ఉన్నతాధికారులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. ఈ విద్యాసంస్థలకు చెందిన ఆరు జూనియర్ కళాశాలలపై గుంటూరు, నెల్లూరు జిల్లాల నుంచి ప్రత్యేకంగా వచ్చిన విద్యాశాఖ, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ తనిఖీలు అర్ధరాత్రి దాటే వరకు సాగాయి.అధికారుల సుదీర్ఘ తనిఖీల్లో సదరు విద్యాసంస్థల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఏ ఒక్కటి కూడా సక్రమంగా పాటించడం లేదనే దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. అగ్నిమాపక శకటం వెళ్లేందుకు కనీస స్థలం లేకపోవడం, ఫైర్ సేఫ్టీ అనుమతులు గడువు ముగిసినా నూతనీకరించకపోవడం, సామర్థ్యానికి మించి ఒకే గదిలో విద్యార్థులను గొర్రెల మందలా ఉంచడం వంటి అనేక లోపాలను అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, ల్యాబ్‌లలో కెమికల్స్ భద్రత సరిగా లేకపోవడం, విద్యార్థులకు కనీస తాగునీరు, పరిశుభ్రమైన శానిటేషన్ వసతులు కూడా కల్పించకపోవడాన్ని కూడా గుర్తించారు.రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ఉండేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారులు అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. పొరుగు జిల్లా అయిన గుంటూరుతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించారు. కాలేజీ రికార్డులు, అటెండెన్స్ రిజిస్టర్లు, బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్, హాస్టల్ అనుమతులకు సంబంధించిన ప్రతీ పత్రాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అర్ధరాత్రి దాటే వరకు అటెండెన్స్ సాఫ్ట్‌వేర్ డేటాను, అడ్మిషన్ల రికార్డులను క్రాస్ వెరిఫై చేసిన అధికారులు.. అనుమతులు లేని అదనపు సెక్షన్లను నడుపుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించి ఆయా ఫైళ్లను సీజ్ చేశారు.ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కుమారుడు చైర్మన్‌గా ఉన్న విద్యాసంస్థలు కావడంతో, ఐదేళ్ల హయాంలో ఇక్కడి లోపాలపై స్థానిక అధికారులు కన్నెత్తి కూడా చూడలేదనే ఆరోపణలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా రూల్స్ ఉల్లంఘించే కార్పొరేట్ కాలేజీలపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ తనిఖీలపై గుంటూరు, నెల్లూరు అధికారులు తుది నివేదికను ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్‌కు సమర్పించనున్నారు. నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కిన కృష్ణ చైతన్య విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయడంతో పాటు భారీగా జరిమానా విధించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఉన్నతాధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కదిరిలో సవాళ్లు.. ప్రతి సవాళ్లు

**అనంతపురం, జూన్ 22, పెన్ పవర్:** సత్యసాయి జిల్లాలో టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మధ్య నడుస్తున్న వ్యక్తిగత ఆరోపణలు, సవాళ్లు కదిరి రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఇరు పార్టీల నేతలు అవినీతి, కబ్జాలు, కుటుంబ సభ్యులపై ఆరోపణలతో బహిరంగ చర్చలకు సై అంటూ సవాళ్లు విసురుకుంటున్నారు.

కదిరి టీడీపీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాయి వేరు.. ఆయన తండ్రి వైఎస్సార్ కూడా ముఖ్యమంత్రిగా పనిచేశారు. అలాంటి నాయకుడి భార్యను అకారణంగా రాజకీయాల్లోకి లాగి అవమానిస్తావా అంటూ ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యేను నిలదీశారు. నీతి, నిజాయితీల గురించి మాట్లాడే ముందు ఎమ్మెల్యే తన గతం, చరిత్ర గురించి ఆలోచించుకోవాలని, మహిళల గురించి మాట్లాడే ముందు కొంత సంస్కారం నేర్చుకోవాలని హితవు పలికారుఎమ్మెల్యే ప్రసాద్ అవినీతి గురించి మాట్లాడితే కదిరి ప్రజలు నవ్వుకుంటున్నారని ప్రవీణ్ రెడ్డి ఎద్దేవా చేశారు. కదిరి నియోజకవర్గంలో బ్రాందీ షాపులు, పల్లెల్లో బెల్ట్ షాపులు పెట్టించి.. మద్యం బాటిల్‌పై రూ. 20 నుండి రూ. 40 వరకు అధికంగా అమ్మించి కమిషన్లు దండుకుంటోంది ఎమ్మెల్యే కాదా? అని ప్రశ్నించారు. ఆ అక్రమంగా వసూలు చేసిన డబ్బులు మీ ఇంట్లో వాళ్లు ఇస్తున్నారా అని మేము అడిగితే అది తప్పు అవుతుందా? అని ఘాటుగా నిలదీశారు. అంతేకాకుండా, కదిరిలో ఎమ్మెల్యే తన ఇంటి ముందున్న దేవుడి మాన్యం స్థలాన్ని 15 ఏళ్లుగా కబ్జా చేసి సొంత పార్కింగ్‌గా వాడుకోవడం నిజం కాదా అంటూ దేవాదాయ శాఖ భూముల కబ్జాపై సంచలన ఆరోపణలు చేశారు.గడిచిన రెండున్నరేళ్ల కాలంలో కదిరి నియోజకవర్గానికి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని ప్రవీణ్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా కదిరిలో మైనార్టీ ముస్లింలపై ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పేద ముస్లింలు పెళ్లిళ్లు చేసుకునే ప్రభుత్వ షాదీ మహల్‌కు రెండున్నరేళ్లుగా ఎందుకు తాళాలు వేశారు? వారు చేసిన పాపం ఏంటి? అని ప్రశ్నించారు. ఇది చాలదన్నట్లు, కదిరి కాలేజీ సర్కిల్‌లో కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ బోర్డు స్థలంలో ముస్లింల సమాధులను సైతం తొలగించి, ఆ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా వేసి అమ్ముకోవాలని ఎమ్మెల్యే ప్రయత్నించడం వాస్తవం కాదా అంటూ నిలదీశారు.కదిరిలో తాను అడిగిన సూటి ప్రశ్నలకు ఎమ్మెల్యే ప్రసాద్ నేరుగా సమాధానం చెప్పాలని, తన అనుచరులను ప్రయోగించి పారిపోవద్దని ప్రవీణ్ రెడ్డి సవాల్ విసిరారు. వారిని బలి చేయవద్దు. రేపు ప్రభుత్వం మారితే నీకంటే ముందు వాళ్లే కేసుల్లో ఇరుక్కుంటారు, అప్పుడు వారి పరిస్థితి ఏమిటో ఆలోచించు అని హెచ్చరించారు. మనం ఇద్దరం నేరుగా కూర్చుని కదిరి అభివృద్ధిపై, కబ్జాలపై మాట్లాడుకుందాం. ఏ చర్చకైనా నేను సిద్ధం అంటూ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. ప్రస్తుతం కదిరిలో వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య జరుగుతున్న ఈ మాటల యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. భూకబ్జాలు, మద్యం మాఫియా, వక్ఫ్ ఆస్తుల ఆక్రమణల వంటి కీలకమైన ఆరోపణలు తెరపైకి రావడంతో స్థానిక రాజకీయాలు వేడెక్కాయి. ప్రవీణ్ రెడ్డి విసిరిన ఈ సవాళ్లపై ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ , టీడీపీ శ్రేణులు ఏ విధంగా స్పందిస్తాయో, ఈ బహిరంగ చర్చ సవాల్ ఎక్కడి వరకు దారితీస్తుందో అని కదిరి ప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారు.

# సాయికృష్ణ కేసు.. మార్కాపురం టు విజయవాడ మధ్యలో ఏం జరిగింది?

**ఒంగోలు, జూన్ 22, పెన్ పవర్:** విజయవాడ నగరంలో సాయికృష్ణ అదృశ్యం కేసు ఇప్పుడు పెను సంచలనంగా మారింది. అసలు సాయికృష్ణ ఏమయ్యాడు, పోలీసులు కస్టడీలో ఉండగానే ప్రాణాలు కోల్పోయాడా? లేదా ఎవరైనా మాయం చేశారా? ఈ ప్రశ్నల చుట్టూ తిరుగుతున్న మిస్టరీని ఛేదించేందుకు ఏసీపీ దైవప్రసాద్ నేతృత్వంలోని స్పెషల్ టీమ్ రంగంలోకి దిగింది. శుక్రవారం ఉదయమే కృష్ణ లంకలోని సాయికృష్ణ నివాసానికి చేరుకున్న అధికారులు, కుటుంబసభ్యుల నుంచి సేకరించిన వివరాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. ఒకవైపు కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు, మరోవైపు పోలీసుల ఇన్వెస్టిగేషన్ మధ్య ఈ కేసులో అనేక మలుపులు తిరుగుతోంది. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చినప్పటి నుంచి స్టేషన్‌లో జరిగిన పరిణామాల వరకు ప్రతి అంశాన్ని దర్యాప్తు బృందం భూతద్దంతో వెతుకుతోంది. ముఖ్యంగా పోలీసులపైనే ఆరోపణలు వస్తుండటంతో సాక్ష్యాల సేకరణలో అధికారులు అత్యంత గోప్యత పాటిస్తున్నారు. ఏసీబీ దైవప్రసాద్ బృందం నేరుగా సాయికృష్ణ ఇంటికి వెళ్లింది. అక్కడ సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి మేనమామ నాగేశ్వరరావు, పిన్ని కనకదుర్గలను సుదీర్ఘంగా విచారించి వారి స్టేట్మెంట్‌లు రికార్డ్ చేశారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు చేసిన ఆరోపణలు విచారణాధికారులను సైతం విస్మయానికి గురి చేశాయి. సాయికృష్ణను మార్కాపురం నుంచి తీసుకొచ్చి కృష్ణలంక స్టేషన్ లాకప్‌లో ఉంచారని, అక్కడ సీఐ నాగరాజు అతడిని అమానుషంగా చిత్ర వధ చేసి చంపేశారని వారు ఆరోపించారు. కుటుంబ సభ్యుల స్టేట్మెంట్‌ల అనంతరం దర్యాప్తు టీం కృష్ణ లంక స్టేషన్‌కు చేరుకుంది. అక్కడ కేవలం మాటలతో కాకుండా డిజిటల్ ఎవిడెన్స్ ఆధారంగా నిజానిజాలు తేల్చాలని నిర్ణయించింది. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ కెమెరాల దృశ్యాలు అత్యంత కీలకం కావడంతో అప్పటికప్పుడు ఫోరెన్సిక్ అండ్ సైబర్ అనాలసిస్ టీమ్ పిలిపించారు. వీటిన్నింటినీ అధికారులు సీజ్ చేసి, విశ్లేషణ కోసం నేరుగా ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ రాత్రి స్టేషన్‌లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి ఈ డిజిటల్ ఆధారాలే ఇప్పుడు కీలకంకానున్నాయి. సాయికృష్ణను మార్కాపురం నుంచి విజయవాడకు ఎప్పుడు తీసుకొచ్చారు? ఈ ఆపరేషన్‌లో ఎవరెవరు పాల్గొన్నవారు? అనే కోణంలో విచారణ సాగుతోంది. టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ లతాకుమారితోపాటు మరో ఎనిమిది మంది సిబ్బందిని శుక్రవారం దర్యాప్తు టీం విచారించింది. పెండింగ్‌లో ఉన్న ఛీడీఓ అమలు చేసేందుకే సాయికృష్ణ కోసం నలుగురు సిబ్బందిని మార్కాపురం పంపినట్టు ఏడీసీపీ వివరించినట్టు సమాచారం. అయితే అతడి తీసుకొచ్చిన తర్వాత ఎవరికి అప్పగించారు.?లాకప్‌లో ఉంచిన సమయం ఎంత? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు వారి స్టేట్మెంట్‌లు రికార్డు చేశారు. కేసు తీవ్రతను దృష్ట్యా, ఈ అదృశ్యం వ్యవహారంపై విచారణాధికారిగా తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్‌ను నియమించారు. ఆయన శుక్రవారం విజయవాడకు చేరుకుని, తొలుత డీజీపీని కలిసి కేసు పురోగతిని వివరించారు. అనంతరం విజయవాడ సీపీ రాజశేఖరబాబును కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నేరుగా కృష్ణలంక స్టేషన్‌కు వెళ్లిన ఎస్పీ, అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశ్నిస్తూ, ఎక్కడైనా గ్యాప్స్ ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రస్తుతానికి దర్యాప్తు బృందం ఎనిమిది మంది కీలక సిబ్బందిని విచారిస్తోంది. ఇందులో టాస్క్‌ఫోర్స్, కృష్ణలంక స్థానిక పోలీసు సిబ్బంది ఉన్నారు.



**చట్టం ఏం చెప్తోంది? శవం లేకపోతే కేసు నిలవదా?**

సినీ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించిన దృశ్యం' సినిమా కథ అందరికీ గుర్తే. అక్కడ ఒక హత్య జరుగుతుంది, నిందితులు ఎవరో పోలీసులకు స్పష్టంగా తెలుసు. కానీ, బాడీ దొరక్కపోవడంతో హీరో చాకచక్యంగా చట్టం పరిధి నుంచి తప్పించుకుంటాడు. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకులు కూడా శవం దొరకకూడదని, హీరో సేఫ్ కావాలని టెన్షన్‌తో కోరుకుంటారు. సరిగ్గా ఇదే తరహా సస్పెన్స్, ఉత్కంఠ ఇప్పుడు విజయవాడ కృష్ణలంకకు చెందిన రౌడీషీటర్ గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులోనూ కనిపిస్తోంది. సాయికృష్ణ కనిపించకుండా పోయి నెల రోజులు దాటుతున్నా, అతని ఆచూకీ ఏమైందనే దానిపై అటు పోలీసుల దగ్గర, ఇటు కోర్టుల దగ్గర స్పష్టమైన సమాధానం లేదు. చట్టం ముందు ప్రస్తుతం అతను 'మిస్సింగ్' మాత్రమే."పోలీసులు అతడిని కస్టడీలోనే చంపేశారు.. బూడిద కూడా లేకుండా కాల్పించేశారు" అంటూ వస్తున్న వార్తలన్నీ ప్రస్తుతం కేవలం రాజకీయ ఆరోపణలు, గాసిప్స్‌గానే ప్రచారంలో ఉన్నాయి. ఒకవేళ లాకప్‌లో ఏదైనా అనూహ్య సంఘటన జరిగి ప్రాణాలు పోయి ఉంటే.. సాధారణంగా పోలీసులు ఆసుపత్రికి తరలించడమో, గుండెపోటు అని కవర్ చేయడమో చేస్తుంటారు. కానీ, ఇక్కడ అసలు ఆనవాళ్లే లేకుండా మాయం చేశారనే ప్రచారం దృశ్యం సినిమాలోని పోలీస్ స్టేషన్ కింద శవాన్ని దాచిపెట్టిన ట్విస్ట్‌ను గుర్తుకు తెస్తోంది. ఈ వ్యవహారంలో పటమట, కృష్ణలంక పోలీస్ సర్కిళ్లలో ఏం జరిగిందో ఎవరికీ తెలియదు, పోలీసులు నోరు విప్పడం లేదు. దీంతో ఈ ఉదంతం ఎప్పటికీ ఛేదించలేని ఒక మిస్టరీగా మిగిలిపోనుందా అనే అనుమానాలు బలపడుతున్నాయి.ఈ కేసులో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. తాము సాయికృష్ణను అసలు అదుపులోకే తీసుకోలేదని పోలీసులు కోర్టుకు గట్టిగా చెప్పలేకపోతున్నారు. సాయికృష్ణతో పాటు మార్కాపురంలో పట్టుబడిన మిగిలిన వారిని పోలీసులు విచారించి అప్పట్లోనే వదిలేశారు. వారితో పాటే సాయికృష్ణను కూడా మేము వదిలేశాం, ఆ తర్వాత అతను ఎక్కడికి వెళ్ళాడో మాకు తెలియదు అని చెప్పుకునే లూప్‌హోల్ పోలీసులకు ఉంది. కానీ, తమకు అసలు సంబంధమే లేదని పూర్తిగా తిరస్కరించకుండా, విచారణకు సమయం కోరడమే ఇక్కడ కథను మలుపు తిప్పుతోంది. సాయికృష్ణ ఆనవాళ్లు దొరక్కపోతే, తాము స్టేషన్ నుంచి పంపించేసిన తర్వాతే అతను అదృశ్యమయ్యాడనే వాదనను పోలీసులు తెరపైకి తెచ్చే అవకాశం లేకపోలేదు.దృశ్యం సినిమాలో లాగా శవం దొరక్కపోతే పోలీసులు చట్టపరంగా సేఫ్ అయినట్లేనా అంటే.. న్యాయశాస్త్రం ప్రకారం అలా అనుకుంటే పొరపాటే. కార్పస్ డెలెక్టి సూత్రం ప్రకారం సాధారణంగా నేరాన్ని నిరూపించడానికి భౌతిక ఆధారాలు అవసరమే అయినప్పటికీ.. సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో స్పష్టం చేసినట్లు పరిస్థితుల ప్రభావం బలంగా ఉండి, నిందితుడు చివరిసారిగా ఎవరి ఆధీనంలో ఉన్నాడో రుజువైతే శవం లేకపోయినా శిక్ష ఖరారు చేయవచ్చు." సాయికృష్ణను పోలీసులు తీసుకెళ్లినట్లు సాక్ష్యాలు ఉన్నాయి కాబట్టి, ఆ తర్వాత అతను ఏమయ్యాడో నిరూపించాల్సిన పూర్తి బాధ్యత సెక్షన్ 106 ప్రకారం పోలీసుల పైనే ఉంటుంది. హైకోర్టు విధించిన గడువు లోగా ఆనవాళ్లు దొరక్కపోతే.. ఈ దృశ్యం' తరహా కథ క్లైమాక్స్ పోలీసులకు చుట్టుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# ముద్రగడకు భరోసా ఎవరు...

**కాకినాడ, జూన్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒకప్పుడు చక్రం తిప్పిన సీనియర్ కాపు నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. కొంతకాలంగా కిడ్నీ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న ముద్రగడ అస్వస్థతకు గురికావడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రి యశోదకు తరలించారు. అయితే, అక్కడ వైద్య ఖర్చులు ఊహించని స్థాయిలో ఉండటంతో.. ఆ బిల్లులు భరించలేక రాత్రికి రాత్రే ఆయనను సమీపంలోని ఒక చిన్న ప్రైవేట్ ఆస్పత్రికి మార్చడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముద్రగడను కేవలం రాజకీయ అవసరాల కోసమే వాడుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఇప్పుడు ఆయన వైద్యానికి కనీస భరోసా ఇవ్వకపోవడంపై ముద్రగడ అనుచరులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.గత సార్వత్రిక ఎన్నికల నుంచి వైసీపీకి కాపు అస్త్రంగా ముద్రగడ ఉపయోగపడ్డారు. ఆయనకు ఇష్టం లేకపోయినా, వయసు సహకరించకపోయినా.. ఆయన కుమారుడికి రాజకీయ ప్రాధాన్యత ఇస్తామంటూ, భవిష్యత్తు బాగుంటుందంటూ వైసీపీ అగ్రనాయకత్వం ముద్రగడను ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేసిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు నాయుడిని, ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ ముద్రగడతో ఘాటైన లేఖలు రాయించడం, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టించడం, ఆఖరికి అనారోగ్యంతో ఉన్నా బలవంతంగా వీడియో బైట్స్ విడుదల చేయించడం వెనుక వైసీపీ వ్యూహకర్తలే ఉన్నారన్నది బహిరంగ రహస్యం. తాజాగా సాయికృష్ణ ఉదంతంలో ఆయనతో ఓ లేఖ రాయించేందుకు ప్రయత్నించారు. కానీ ఈలోపే ఆయన ఆసుపత్రి పాలవ్వడంతో కథ అడ్డం తిరిగింది.హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడ వైద్య ఖర్చుల విషయంలో సాయం కోరేందుకు ఆయన కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు తాడేపల్లి ప్యాలెస్‌ను, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని సంప్రదించేందుకు గట్టిగానే ప్రయత్నించినట్లు సమాచారం. అయితే, ఈ సంప్రదింపుల ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయని టాక్. అసలు ఎవరూ పట్టించుకోలేదు. కార్పొరేట్ ఆసుపత్రి భారీ ఖర్చులకు సంబంధించిన ఆర్థిక భరోసా లేదా సాయంపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదని తెలుస్తోంది.ముద్రగడ పద్మనాభం లాంటి ఒక సీనియర్ లీడర్‌ను ఆపద సమయంలో వైసీపీ ఒంటరిని చేసిందనే వార్త గోదావరి జిల్లాల్లోని కాపు శ్రేణులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. అవసరమైనప్పుడు పవన్ కల్యాణ్‌పైకి ఉసిగొల్పి.. పంతానికి పోయి పేరు మార్చుకునే దాకా ముద్రగడను వాడుకుని, ఇప్పుడు వైద్యం చేయించుకునే పరిస్థితి వస్తే చేతులెత్తేస్తారా అంటూ క్షేత్రస్థాయి అనుచరులు మండిపడుతున్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను తిట్టడానికే ముద్రగడ పనికొచ్చారా.. ఆయన ప్రాణాల కంటే పార్టీ ప్రయోజనాలే ఎక్కువయ్యాయా? అనే ప్రశ్నలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి.ఓ వైపు ముద్రగడ ఆరోగ్యపరిస్థితి బాగోలేక ఆస్పత్రిలో ఉంటే కాపు నాయకుల పేరుతో తోట త్రిమూర్తులు వంటి వారు హడావుడి ప్రారంభించారు. రాజకీయాల్లో యూజ్ అండ్ త్రో జగన్‌కు కొత్తేమీ కాకపోయినా.. ముద్రగడ లాంటి సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల నేత విషయంలో ప్రదర్శిస్తున్న వైఖరి ఆ పార్టీ నైతికతను ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రత్యర్థులపై బురద చల్లడానికి ఒక సీనియర్ నేత ఇమేజ్‌ను ఎమోషనల్‌గా వాడుకుని, ఆయన ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రి బెడ్‌పై ఉంటే ఆర్థికంగా ఆదుకోకపోవడం ముద్రగడ అనుచరులకే కాకుండా తటస్థులకు కూడా మింగుడుపడటం లేదు

# అనంతపురం టూ అమరావతి...

**అనంతపురం జూన్ 22, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వేగంగా చేరుకునేలా ఆయా జిల్లాల్లో ప్రభుత్వం పలు ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో హైవేలు, రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వేగంగా చేరుకునేలా ప్లాన్ చేశారు. ఈ రోడ్లకు సంబంధించిన పనులు పూర్తిచేస్తే ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. రాజధాని అమరావతికి అన్ని జిల్లాల నుంచి కనెక్టివిటీ ఉండేలా ప్లాన్ చేసింది. కేంద్రం సహకారంతో కొత్తగా రోడ్లకు సంబంధించి ప్రాజెక్టుల్ని తీసుకొచ్చే పనిలో ఉంది. అనంతపురం జిల్లా నుంచి అమరావతికి వెళ్లడానికి హైవేలు, రోడ్లకు సంబంధించిన ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేందుకు నేషనల్ హైవే-544జీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం 624 కి.మీ.ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ విజయవాడ నుంచి బెంగళూరుతో కనెక్ట్ చేస్తోంది. విజయవా నుంచి నేషనల్ హైవే 16 మీదుగా వచ్చి ప్రకాశం జిల్లా ముప్పవరం, అద్దంకి మీదుగా హైవే వెళుతుంది. ఈ హైవే పూర్తి చేస్తే 110 కి.మీ.లు దూరం తగ్గి, ప్రయాణ సమయం తగ్గుతుందంటున్నారు. ఈ హైవే ప్రకాశం, నెల్లూరు, కడప, శ్రీ సత్యసాయి జిల్లా మీదుగా వెళుతుంది. అలాగే అనంతపురం జిల్లా నుంచి అమరావతి వెళ్లేందుకు రోడ్ల అనుసంధానంపై ఫోకస్ పెట్టారు.మలకవేముల క్రాస్ దగ్గర జంక్షన్ ఏర్పాటు చేసి బీకేవీ (బెంగళూరు, కదిరి, విజయవాడ) ప్రాజెక్టు ద్వారా అనంతపురం జిల్లా జిల్లా నుంచి అమరావతికి కేవలం 5 గంటల్లో చేరేలా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభంకానున్నాయి. ముదిగుబ్బ నుంచి కదిరి వరకు 4 లైన్ హైవేను రూ. 707 కోట్లతో నిర్మించనున్నారు. అనంతపురం, బెంగళూరులను అనుసంధానం చేసే రోడ్లను మలకవేముల క్రాస్ దగ్గర కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా విజయవాడకు వెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గానికి నాలుగు లైన్ల రోడ్డు కూడా ప్రతిపాదించారు. అనంతపురం నుంచి ఉరవకొండకు రోడ్డు ప్రతిపాదన కన్సల్టేషన్ స్థాయిలో ఉంది. గుత్తి - కర్ణాటకలోని బీదర్ హైవే విస్తరణ కూడా చేపట్టారు. అలాగే రూ.230 కోట్లతో గుంతకల్లు - బళ్లారి రోడ్డు విస్తరణకు కొత్తగా టెండర్ పిలిచారు.రాయదుర్గంలో రూ.54 కోట్లతో రైల్వే బ్రిడ్జి, రోడ్డు విస్తరణ పనులు మొదలుకానున్నాయి. రూ.25 కోట్లతో ముదిగుబ్బ నుంచి పుట్టపర్తి రోడ్డు విస్తరణకు టెండర్‌లు ఆహ్వానించారు. కదిరిలో రోడ్లు, డ్రైన్లకు సంబంధించి ఇక రూ.30 కోట్లతో పనులు ప్రారంభించనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులపై ఫోకస్ పెట్టారు. రోడ్ల విస్తరణతో పాటుగా అన్ని పనుల్ని పూర్తి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయంటున్నారు. మలకవేముల జంక్షన్ కీలకంగా మారుతుందంటున్నారు. ప్రయాణ సమయం తగ్గి అమరావతికి ఐదు గంటల్లో వెళ్లొచ్చంటున్నారు. ప్రస్తుతం బెంగళూరు టు విజయవాడ మధ్య నేషనల్ హైవే-544జీ పనులు కూడా చకచకా సాగుతుండటంతో బెంగళూరు, అనంంతపురం నుంచి అమరావతికి , విజయవాడకు త్వరగా వెళ్లొచ్చు.. ప్రయాణ సమయం తగ్గుతుందని భావిస్తున్నారు.

# ఏపీలో సర్..డర్

**తిరుపతి, జూన్ 22, పెన్ పవర్:** అధికార పార్టీ అయినా.. అపోజిషన్ లీడర్లు అయినా ఇప్పుడు అందరికీ ఒకటే ఫోబియా. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారాయి.. బెంగాల్‌లో దీదీకి చుక్కలు కనిపిస్తున్నాయి. అటు టీఎంసీ, ఇటు డీఎంకే ఓడటమే కాదు.. రెండు పార్టీల అధినేతలు సీఎంగా ఉండి సొంత సీటులో ఓటమి చవిచూశారు. ఇదంతా సరే. ఆ స్టేట్స్‌లో వాళ్లిద్దరు ఓడితే.. ఏపీలో పార్టీలకు, లీడర్లకు టెన్షన్ ఎందుకనే కదా డౌట్. అక్కడికే వస్తున్నా.. కేంద్రం చేపట్టిన సర్ ప్రక్రియే.. బెంగాల్‌లో గెలుపోటముల్ని డిసైడ్ చేసిందన్న ప్రచారంతో ఢిల్లీ టు అమరావతి.. ఆ సర్ చుట్టూనే రాజకీయాలు చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా ఏపీలో అపోజిషన్‌లో వైసీపీ అయితే ఫుల్ అటెన్షన్ మోడ్‌లోకి వచ్చేసింది. అందరికంటే ముందే సర్ పై తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో కీలక సమావేశం నిర్వహించిన జగన్.. లీడర్లకు దిశానిర్ధేశం చేశారు. అలర్ట్‌గా ఉండాలని.. ఎక్కడా తమ పార్టీకి చెందిన ఓటర్ల ఓట్లు పోకుండా క్రాస్ వెరిఫికేషన్ చేసుకోవాలని సూచించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్. మరణించిన, చిరునామా మారిన, అలాగే డూప్లికేట్ ఓట్లను తొలగించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం సర్ ముఖ్య ఉద్దేశం. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ చేసుకుంటూ, తాజా ఓటర్ల వివరాలు సేకరిస్తూ వస్తున్నారు. బూత్ లెవల్ అధికారులు డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారు. ఏపీలో ఈ నెల 15న మొదలైన ఈ ప్రక్రియ వచ్చే నెల 15 వరకు.. నెలరోజుల పాటు కొనసాగుతుంది. బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటికి వచ్చినప్పుడు ఓటర్లు లేకపోతే అంతే సంగతులు. ఈ మాటే అటు పార్టీలకు.. ఇటు లీడర్లకు కంటిమీదు కునుకు లేకుండా చేస్తోంది. డిసెంబర్‌లో కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎస్ఐఆర్ ప్రక్రియ ఈ ఏడాది జరిగిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్న వాదన బలంగా ఉంది. సర్ ప్రక్రియనే కొందరు ముఖ్యనేతల తలరాతలను మార్చేసిందన్న టాక్ వినిపిస్తోంది. సర్ ప్రక్రియ కింద ఒక్క తమిళనాడు రాష్ట్రంలోనే 97లక్షల ఓట్లు తొలగించినట్లు అంచనా. ఈ ఓట్లు తొలగింపు దాదాపు 40 అసెంబ్లీ నియోజకవర్గాల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపిందని అంటున్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ పోటీ చేసిన కొలత్తూరు నియోజకవర్గంలో ఏకంగా లక్షకు పైగా ఓట్లను ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించారు. ఆయన కొలత్తూరులో 8వేల 795 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పెద్దఎత్తున జరిగిన ఓట్లు తొలగింపే కొలత్తూరులో స్టాలిన్‌ను ఓటమి పాలు చేసిందని బలంగా నమ్ముతున్నారు డీఎంకే నేతలు.ఇక పశ్చిమ బెంగాల్‌లో 91 లక్షలకు పైగా ఓట్లు డిలీటయ్యాయి. ఆ స్టేట్‌లోని మొత్తం ఓట్లలో ఇది దాదాపు 12 శాతం. ఒక్క ఓటుతోనే నేతల జాతకాలు, తలరాతలు మారుతున్న పరిస్థితి. అలాంటిది 12 శాతం ఓట్లు లేకుండా పోతే..రిజల్ట్ షాకింగ్‌గా ఎందుకుండవన్న చర్చ జరుగుతోంది. బెంగాల్‌లో 294 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 30 స్థానాల్లో గెలుపు మార్జిన్ కంటే, అక్కడ తొలగించిన ఓట్లే ఎక్కువ. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ పోటీ చేసిన భవానీపూర్‌లో 50 వేల ఓట్లు డిలీట్ అయ్యాయట. ఆమె 15 వేల ఓట్లతో ఓడిపోయారు. ఆ రెండు రాష్ట్రాల్లో జరిగిన ఓట్ల తొలగింపు..ఫలితాలు తారుమారైన సీన్‌ను గుర్తు చేసుకుంటే చాలు..ఏపీల పార్టీలకు వణుకు పుడుతోందటబెంగాల్, తమిళనాడు ఎన్నికలకు ముందు ూ.×.=పై ఏ పార్టీ పెద్ద సీరియస్‌గా కాన్సన్‌ట్రేట్ చేయలేదు. వన్స్ అక్కడ సీన్ మారిపోవడంతో ఏకంగా వరుసపెట్టి సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌ను అలర్ట్ చేస్తున్నాయి పార్టీలు. సిట్టింగ్ ఎమ్మెల్యేలే కాకుండా ప్రతిపక్ష నేతలు తమ అనుచరులను.. సర్ ప్రక్రియ చేపడుతున్న సిబ్బంది వెంట తిప్పుతున్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను యాక్టివ్ చేస్తున్నారు. ఏ ఓటు తీసేస్తున్నారు.? ఏ ఓటు కలుపుతున్నారన్న దానిపై నాయకులు ఏ రోజుకు ఆ రోజు డేటా తెప్పించుకుని పరిశీలిస్తున్నారట. ముఖ్యంగా గత ఎన్నికల్లో తక్కువ మార్జిన్‌తో అంటే ఐదు నుంచి పదివేలలోపు ఓట్ల తేడాతో విజయం సాధించిన నేతల గుండెల్లో ఎస్ఐఆర్ గుబులు రేపుతోందట. ఈ ప్రక్రియ వచ్చే ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న కంగారు నాయకుల్లో మొదలైంది.అర్బన్ ఏరియాల్లో కంటే రూరల్ ఏరియాలోని దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.

*Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965*

# భార్యను హత్తుకుని కన్నీటి వీడ్కోలు.. బ్రిటన్ ప్రధాని పదవికి రాజీనామా..



బ్రిటన్ (యూకే) రాజకీయాల్లో ఒక అత్యంత అరుదైన, భావోద్వేగ క్షణం చోటుచేసుకుంది. దేశ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన కీర్ స్టార్మర్.. తన చివరి అధికారిక ప్రసంగంలో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. దేశానికి సేవ చేసే అత్యున్నత బాధ్యతను నిర్వర్తించడం తన జీవితంలోనే అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్న ఆయన.. ఇకపై తన పూర్తి సమయాన్ని కుటుంబానికే కేటాయించబోతున్నట్లు ప్రకటించారు. ప్రసంగం ముగిసిన వెంటనే వేదిక దిగి.. తన భార్యను ఆప్యాయంగా హత్తుకుని ఆయన కన్నీటి వీడ్కోలు పలికిన దృశ్యం అక్కడి వారందరినీ కదిలించింది. "ఇప్పుడైనా మంచి భర్తగా, తండ్రిగా ఉండాలనుకుంటున్నా" అంటూ తన వీడ్కోలు ప్రసంగంలో కీర్ స్టార్మర్ మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయి. రాజకీయాల కంటే, పదవుల కంటే కుటుంబ బంధాలే మిన్న అని ఆయన చాటిచెప్పారు. గద్గద స్వరంతో ఆయన ఏమన్నారంటే "ఈ దేశంలోనే అత్యంత కీలకమైన, పెద్ద ఉద్యోగాన్ని నేను వదిలి వెళ్తున్నాను. బ్రిటన్ ప్రధానమంత్రిగా ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం నా పూర్వజన్మ సుకృతం, నా అదృష్టం. అయితే, ప్రజా జీవితంలో పడి ఇప్పటివరకు నా కుటుంబానికి న్యాయం చేయలేకపోయాను. ఇప్పుడు నా జీవితంలో అత్యంత ముఖ్యమైన మరో బాధ్యతపై దృష్టి పెట్టాలనుకుంటున్నాను. నా అద్భుతమైన భార్యకు ఒక ఉత్తమ భర్తగా చేయగలిగినదంతా చేస్తాను. నా పిల్లలకు ఒక మంచి తండ్రిగా ఉండేందుకు నా సమయాన్ని వెచ్చిస్తాను. మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు." అంటూ ముగించారు.

**సభా ప్రాంగణంలో మిన్నంటిన చప్పట్లు**

ఈ మాటలు చెబుతున్న సమయంలో స్టార్మర్ తన భావోద్వేగాన్ని అదుపులో పెట్టుకోలేకపోయారు. ప్రసంగం ముగించి వేదిక దిగిన ఆయన నేరుగా సభలో ఉన్న తన భార్య వద్దకు వెళ్లి ఆమెను గట్టిగా హత్తుకున్నారు. దేశాన్ని నడిపించిన ఒక శక్తివంతమైన నాయకుడు, భార్య కౌగిలిలో ఒక సామాన్య వ్యక్తిలా మారి కన్నీరు పెట్టుకోవడం అక్కడ ఉన్న వారిని ఆశ్చర్యానికి, ఆవేదనకు గురిచేసింది. ఈ అద్భుత దృశ్యంతో సభా ప్రాంగణమంతా చప్పట్లతో మార్మోగిపోయింది. పలువురు రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు లేచి నిలబడి ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు**

ప్రధానమంత్రి హోదాలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన స్టార్మర్.. చివరికి కుటుంబానికే మొదటి ప్రాధాన్యత ఇస్తూ తీసుకున్న ఈ నిర్ణయం బ్రిటన్ ప్రజలను సైతం భావోద్వేగానికి గురిచేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. "పదవి కంటే కుటుంబమే ముఖ్యమని నిరూపించిన నిజమైన నాయకుడు".. "నిజాయితీ గల భావోద్వేగ వీడ్కోలు" అంటూ ప్రపంచవ్యాప్తంగా నెటిజన్లు స్టార్మర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.. ప్రజా జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా కుటుంబ బంధాల విలువ ఎంతో గొప్పదని ఆయన సందేశం మరోసారి గుర్తు చేసిందని.. స్టార్మర్ తన భార్యను హత్తుకున్న ఈ క్షణం బ్రిటన్ రాజకీయ చరిత్రలోనే అత్యంత భావోద్వేగ దృశ్యాల్లో ఒకటిగా నిలిచిపోతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# చైనా, పాక్‌లకు చెక్: భారత్‌కు $482 మిలియన్ల భారీ సైనిక ప్యాకేజీని ప్రకటించిన అమెరికా




భారత్ సరిహద్దుల్లో చైనా, పాకిస్థాన్ దేశాల నుంచి పెరుగుతున్న భద్రతా సవాళ్లు, ఉద్రిక్తతల మధ్య అమెరికా ఒక అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. భారత రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా భారీ సైనిక సహాయ ప్యాకేజీకి అమెరికా ఆమోదం తెలిపింది. భారత సైన్యం ప్రస్తుతం వినియోగిస్తున్న అత్యాధునిక ఏహెచ్-64ఈ అపాచీ అటాక్ హెలికాప్టర్లు.. అలాగే ఎం777ఏ2 అల్ట్రా-లైట్ హోవిట్జర్ ఫిరంగుల నిర్వహణ, విడిభాగాలు, సాంకేతిక మద్దతు మరియు శిక్షణ కోసం సుమారు 482.2 మిలియన్ డాలర్లు (రూ. 4,000 కోట్లకు పైగా) విలువైన ప్యాకేజీని ప్రకటించింది. మారుతున్న అంతర్జాతీయ భౌగోళిక-రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో ఈ నిర్ణయం మైలురాయిగా నిలవనుంది.

**హిమాలయ సరిహద్దుల్లో 'హోవిట్జర్' బలానికి మరింత ఊతం**

ఈ తాజా ప్యాకేజీలో అత్యధిక ప్రాధాన్యతను హిమాలయ పర్వత ప్రాంతాల్లో ముఖ్యంగా తూర్పు లడఖ్ వంటి చైనా సరిహద్దుల్లో మోహరించిన

ఎం777 అల్ట్రా-లైట్ హోవిట్జర్ ఫిరంగులకు కల్పించారు. దీనికోసం దాదాపు 230 మిలియన్ డాలర్లను కేటాయించారు. ఈ ఫిరంగులు బరువు చాలా తక్కువగా ఉండటం వల్ల హెలికాప్టర్ల ద్వారా ఎత్తైన కొండ ప్రాంతాలకు సైతం వీటిని వేగంగా తరలించవచ్చు. ఈ నిధులతో ఫిరంగుల విడిభాగాలు, మరమ్మతులు, సాంకేతిక సేవలతో పాటు భారత సైనికులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. బ్రిటన్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ బీఏఈ సిస్టం ఈ నిర్వహణ బాధ్యతల్లో కీలక భాగస్వామిగా వ్యవహరించనుంది.

**నిరంతర యుద్ధ సన్నద్ధతలో 'అపాచీ' దళాలు**

ప్రపంచంలోనే అత్యంత వినాశకరమైన, శక్తివంతమైన అటాక్ హెలికాప్టర్లుగా పేరుగాంచిన ఏహెచ్ -64ఈ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణ కోసం అమెరికా 198.2 మిలియన్ డాలర్ల మద్దతును ప్రకటించింది. గ్లోబల్ డిఫెన్స్ దిగ్గజాలైన బోయింగ్, లాక్ హీడ్ మార్టిన్ సంస్థలు ఈ హెలికాప్టర్లకు అవసరమైన ఇంజినీరింగ్ సేవలు, లాజిస్టిక్స్ , స్పేర్ పార్ట్స్‌ను సరఫరా చేయనున్నాయి. దీనివల్ల భారత వైమానిక, భూతల రక్షణ దళాల్లోని అపాచీ హెలికాప్టర్లు ఎటువంటి సాంకేతిక లోపాలు లేకుండా 24/7 పూర్తిస్థాయి యుద్ధ సన్నద్ధతతో ఉండేందుకు వీలవుతుంది.

**వ్యూహాత్మక ప్రాధాన్యత, అంతర్జాతీయ విశ్లేషణ**

అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటికే ఈ ప్రతిపాదనను అక్కడి కాంగ్రెస్ ఆమోదానికి పంపగా దానికి సంబంధించిన అధికారిక ప్రక్రియలు కూడా పూర్తయ్యాయి. ఈ ఒప్పందంపై అమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ స్పందిస్తూ..

ఈ ప్యాకేజీ వల్ల ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాలు మెరుగవుతాయని, దీనివల్ల ప్రాంతీయ సైనిక సమతుల్యత ఏమాత్రం దెబ్బతినదని స్పష్టం చేసింది. "ఇది సరికొత్త ఆయుధాల కొనుగోలు ఒప్పందం కానప్పటికీ వ్యూహాత్మకంగా అంతే ప్రాధాన్యత కలిగినది. ప్రస్తుతం భారత్ వద్ద ఉన్న అత్యాధునిక ఆయుధ సంపత్తిని ఎప్పటికప్పుడు అత్యుత్తమ సామర్థ్యంతో ఉంచేందుకు ఈ మెయింటెనెన్స్ ప్యాకేజీ ఎంతో అవసరం." అని ప్రకటించింది.

చైనా సరిహద్దుల్లో అత్యంత వేగంగా సైన్యాన్ని, ఆయుధాలను మోహరించడానికి , పాకిస్థాన్ సరిహద్దుల వెంబడి తలెత్తే ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా తక్షణమే తిప్పికొట్టడానికి ఈ ప్యాకేజీ భారత సైన్యానికి కొండంత అండగా నిలవనుంది. అమెరికా తీసుకున్న ఈ తాజా నిర్ణయం భారత్‌కు రక్షణపరంగా సరికొత్త బూస్ట్‌ను ఇవ్వడమే కాకుండా ఇరుదేశాల మధ్య పెరుగుతున్న సైనిక బంధానికి నిదర్శనంగా నిలిచింది.

# చిన్న తప్పులకు పెద్ద శిక్ష.. 'రీ నీట్'పై విమర్శలు వెల్లువ



దేశవ్యాప్తంగా ఆదివారం జరిగిన రీ నీట్' పరీక్ష సందర్భంగా జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) వ్యవహరించిన తీరుపై విద్యార్థులు, తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ, అవకతవకలతో పరీక్షల వ్యవస్థనే అపహాస్యం చేసిన ఎన్టీఏ, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి విద్యార్థుల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రీ-నీట్ పరీక్షా కేంద్రాల వద్ద అధికారులు వ్యవహరించిన తీరు, ఒకటి, రెండు నిమిషాల ఆలస్యానికే విద్యార్థులను గేట్ల బయట నిలిపివేయడంపై దేశవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. నీట్ పరీక్షల నిర్వహణలో ఘోరంగా విఫలమైన ఎన్టీఏ విద్యార్థుల విషయంలో ఇంత కఠినంగా వ్యవహరించడం కరెక్టు కాదని అంటున్నారు. రకరకాల కారణాల వల్ల నిమిషం, రెండు నిమిషాలు ఆలస్యం అవుతుందని, అందుకే పెద్ద శిక్షలు విధిస్తారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మే 3న జరిగిన పరీక్ష రద్దు కావడానికి మళ్లీ 40 రోజుల తర్వాత రీ నీట్ నిర్వహణకు కారణమైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని నిలదీస్తున్నారు.

నీట్ పరీక్ష అంటేనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఒక పెద్ద కల. ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమైన ఈ పరీక్షా సమయానికి చేరుకోవడంలో సాంకేతిక కారణాలు లేదా ట్రాఫిక్ సమస్యలు వంటి అవాంతరాలు ఎదురవ్వడం సహజమని అంటున్నారు. కానీ, ఎన్టీఏ నిబంధనల పేరుతో విద్యార్థులపై ఎటువంటి కనికరం చూపడం లేదని అంటున్నారు. కనీసం ఒక్క నిమిషం ఆలస్యమైనా సరే, పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించేది లేదని భద్రతా సిబ్బంది తేల్చిచెప్పడం మానవతా దృక్పథం లేని చర్యగా విమర్శకులు అభివర్ణిస్తున్నారు. గూగుల్ మ్యాప్స్ చూపిన తప్పుడు మార్గాల్లో పడి దారి తప్పడం లేదా అనుకోని ట్రాఫిక్ జామ్‌లలో చిక్కుకోవడం వంటి కారణాల వల్ల ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు గేట్ల వద్ద కన్నీరుమున్నీరుగా విలపించినా, అధికారుల మనసు కరగకపోవడం శోచనీయని అంటున్నారు.

ఆదివారం జరిగిన రీనీట్ పరీక్ష సందర్భంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఇటువంటి హృదయవిదారక ఘటనలు వెలుగుచూశాయి. మేడ్చల్ జిల్లా కీసరలోని పరీక్షా కేంద్రం వద్ద తన కూతురిని లోపలికి అనుమతించాలని కోరుతూ ఓ తండ్రి ఏకంగా సెక్యూరిటీ సిబ్బంది పాదాలపై పడి వేడుకోవడం, జగిత్యాలలో మరో తల్లి తన బిడ్డ భవిష్యత్తు కోసం ప్రాధేయపడటం వంటి దృశ్యాలు చూసిన వారిని కలచివేసాయి. హైదరాబాద్‌లోని జేఎన్టీయూ వంటి ప్రతిష్టాత్మక కేంద్రాల వద్ద కూడా ఇదే విధమైన పరిస్థితి కనిపించిందని అంటున్నారు. తమ తప్పులను సరిదిద్దుకునే క్రమంలో నిర్వహించిన ఈ రీ-నీట్ పరీక్షలో, ఎన్టీఏ తన పద్ధతిని మార్చుకుంటుందని భావించిన వారికి మళ్లీ నిరాశే ఎదురైందని అంటున్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి వ్యవస్థాగత లోపాలతో లక్షలాది మంది విద్యార్థుల నమ్మకాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిన ఎన్టీఏ, ఇప్పుడు నిమిషం నిబంధనను కఠినంగా అమలు చేయడంపై మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల మేధస్సును పరీక్షించాల్సిన పరీక్షా సంస్థ, వారి సహనాన్ని, కన్నీళ్లను పరీక్షించడం ఏమాత్రం సమర్థనీయం కాదని విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న సమయంలో, ఇలాంటి మొండి వైఖరిని కొనసాగిస్తే విద్యార్థుల ఆశలు అడియాసలయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎన్టీఏ ఇప్పటికైనా తన నిబంధనలను పునఃసమీక్షించుకుని, విద్యార్థుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచిస్తున్నారు.

# పార్టీలో కుట్ర జరగలేదు సరే.. ఇంతకాలం మౌనమేల మీనాక్షి?




రాజ్యసభ ఎన్నికల బరిలో నామినేషన్ లో వివరాలు పూర్తిగా వెల్లడించని కారణంగా బంగారం లాంటి అవకాశాన్ని మిస్ చేసుకున్న మీనాక్షి నటరాజన్ గురించి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ రిజెక్టు కావటంలో సొంత పార్టీకి చెందిన వారు చేసిన కుట్ర అంటూ ఒక వాదన బలంగా వినిపించటం తెలిసిందే. తెలంగాణ తరఫున బరిలోకి దిగిన ఆమెకు మాత్రమే కాదు.. పార్టీకి సైతం దిమ్మ తిరిగేలా షాకిచ్చిన వైనంపై పలు సంచలన విశ్లేషణలు తెర మీదకు వచ్చాయి. ఇలాంటి వేళ.. చిన్న అంశానికి ఏకంగా రాజ్యసభ సభ్యత్వాన్నే కోల్పోయిన మీనాక్షి మేడమ్ రియాక్షన్ ఏంటి? అన్నది ప్రశ్నగా మారింది. ఇంతకాలం ఈ అంశం మీద మౌనంగా ఉన్న మీనాక్షి.. తాజాగా రియాక్టు అయ్యారు. తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ ఎపిసోడ్ మీద వినిపిస్తున్న వాదనల్ని కొట్టిపారేశారు. మీనాక్షిని అడ్డుకోవటానికి కాంగ్రెస్ లో కుట్ర జరిగిందన్న వాదనలో ఎలాంటి నిజం లేదన్న ఆమె.. అలాంటి అవసరం పార్టీలో ఎవరికి లేదని స్పష్టం చేశారు. తాజాగా ఆమె హైదరాబాద్ లోని గాంధీభవన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా తన నామినేషన్ రిజెక్టు కావటం వెనుక పార్టీకి చెందిన వారే ఉన్నారని..వారిచ్చిన లోగుట్టు సమాచారమే మీనాక్షిని దెబ్బ తీసినట్లుగా జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ నుంచి బరిలోకి దిగిన మీనాక్షికి ఒకలా దెబ్బ పడితే.. మధ్యప్రదేశ్ లో బలం లేనప్పటికి స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ఇచ్చి.. కాంగ్రెస్ కు దెబ్బేసి మరీ.. ఆ సీటు ఇండిపెండెంట్ (సదరు అభ్యర్థి బీజేపీకే మద్దతు ఇస్తారు) కు దక్కేలా చేసిన విషయాన్ని ప్రస్తావించిన మీనాక్షి.. తన నామినేషన్ విషయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి.. ఎలక్షన్ కమిషన్ బీజేపీతో రాజీ పడ్డాయంటూ సంచలన

ఆరోపణలు చేశారు. ఒక కేసులో నాకు నోటీసు ఇచ్చిన సమాచారాన్ని తెలంగాణలో ఎవరైనా ఎందుకు లీక్ చేస్తారు? అని ప్రశ్నించిన ఆమె.. తనను ఇరుకున పడేసేందుకు ఇలాంటి కుట్ర చేశారని.. కాంగ్రెస్ వారే చేశారన్న వాదనలో అస్సలు నిజం లేదని స్పష్టం చేశారు.

తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని.. కేవలం తనకు నోటీసు మాత్రమే ఇచ్చారన్న మీనాక్షి.. ఇలాంటి కేసుల వివరాలు నామినేషన్ లో తెలపాల్సిన అవసరం లేదన్నారు. తన నామినేషన్ రిజెక్టు అయిన ఉదంతంలో తాను ఒక్క నిమిషం కూడా నిరాశకు గురి కాలేదన్న మీనాక్షి.. బీజేపీ ఎలాంటి రాజకీయం చేస్తుందో దేశానికి చూపించామన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ రెండేళ్లుగా చెబుతున్న ఓటు చోరీ.. సీటు చోరీ నిజమన్న విషయం రాజ్యసభ ఎన్నికల్లో మరోసారి రుజువైనట్లుగా పేర్కొన్నారు. ఇదంతా బాగానే ఉంది కానీ.. దొంగలు పడిన ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్లుగా..తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ గుర్తై.. పార్టీ మీద పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన ఇన్నాళ్లకు.. మీనాక్షి మేడమ్ స్పందించటం ఏమిటి? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. నామినేషన్ రిజెక్టు కావటం సరే..దానిపై స్పందించటానికి ఇంత టైం తీసుకున్నారేంటి మీనాక్షి మేడమ్?

# స్విట్జర్లాండ్‌లో ఉద్రిక్తంగా అమెరికా-ఇరాన్ చర్చలు.. జేడీ వాన్స్‌కు అవమానం?

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు శాశ్వత పరిష్కారం కనుగొనే ప్రయత్నంలో భాగంగా స్విట్జర్లాండ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో అమెరికా, ఇరాన్ ప్రతినిధులు స్విట్జర్లాండ్‌లోని ప్రముఖ బర్గెన్‌స్టాక్ రిసార్ట్‌లో ముఖాముఖి సమావేశమయ్యారు. అయితే ఈ చర్చలు ప్రారంభం కావడానికి ముందే చోటుచేసుకున్న కొన్ని అనూహ్య పరిణామాలు ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ సంచలనంగా మారాయి. ముఖ్యంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌కు దౌత్యపరంగా ఘోర అవమానం జరిగిందంటూ కొన్ని వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

ాతీఠ్అటఅఝ్రీ ×త్వశ్రీఅస్త్రవఅఎవ బంవం

**ఫోటో సెషన్‌ను బహిష్కరించిన ఇరాన్ ప్రతినిధులు?**

సమావేశం ప్రారంభానికి ముందు సాంప్రదాయబద్ధంగా అమెరికా ప్రతినిధులు, ఇరాన్ ప్రతినిధులతో కరచాలనం చేసి, గ్రూప్ ఫోటో దిగాలని భావించినట్లు ఇరాన్‌కు చెందిన ప్రముఖ 'తస్నిమ్' వార్తాసంస్థ వెల్లడించింది. అయితే ఇందుకు ఇరాన్ ప్రతినిధులు నిరాకరించినట్లు సమాచారం. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను ఉద్దేశించి చేసిన ఘాటు వ్యాఖ్యలే ఇందుకు కారణమని తెలుస్తోంది. హెజ్‌బొల్లాకు మద్దతు నిలిపివేయాలని.. లేదంటే ఇరాన్‌పై మళ్లీ దాడులు జరిగే అవకాశం ఉందంటూ ట్రంప్ హెచ్చరించడంపై టెహ్రాన్ ప్రతినిధులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ ఆగ్రహంతోనే వారు ఫోటో సెషన్‌లో పాల్గొనడానికి నిరాకరించి, సమావేశ ప్రాంగణం నుండి తాత్కాలికంగా బయటకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది.

**జేడీ వాన్స్ వీడియోల వెనుక అసలు నిజమేంటి?**




ఇదే సమయంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియో అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఆ వీడియోలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కొంత దూరంలో ఒంటరిగా నిలబడి, అక్కడ జరుగుతున్న గందరగోళ పరిస్థితిని గమనిస్తున్నట్లు కనిపిస్తోంది. అనంతరం ఆయన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌లతో మాట్లాడిన దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి.

**వైరల్ అవుతున్న మరో కోణం**

ఖతార్ ప్రధాని పక్కనే ఉన్న పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను పలకరించి.. ఆయన పక్కనే నిలబడిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను మాత్రం కనీసం పలకరించకుండా అభివాదం చేయకుండా దాటి వెళ్లినట్లు మరో వీడియో వైరల్ అయ్యింది. దీనిని నెటిజన్లు అమెరికాకు జరిగిన "దౌత్యపరమైన తిరస్కారం" గా అభివర్ణిస్తున్నారు. అయితే మరికొందరు విశ్లేషకులు మాత్రం కేవలం ఎడిట్ చేసిన లేదా కొన్ని సెకన్ల వీడియో క్లిప్పింగుల ఆధారంగా అంతర్జాతీయ వేదికలపై ఇలాంటి నిర్ధారణలకు రావడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఈ వివాదంపై అటు అమెరికా కానీ, ఇటు ఇరాన్ లేదా సంబంధిత దేశాలు కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు.

**ఉద్రిక్తతల మధ్యే సాగిన కీలక చర్చలు**

ఇలాంటి నాటకీయ పరిణామాలు, ఉద్రిక్త వాతావరణం మధ్యే అమెరికా-ఇరాన్ ప్రతినిధుల సమావేశం కొనసాగింది. ఈ హై-ప్రొఫైల్ భేటీలో ఇరు దేశాలు పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.. ఇరాన్ అణు కార్యక్రమంలో భాగంగా ఇరాన్ అణు సామర్థ్యాల నియంత్రణ, పాత ఒప్పందాల పునరుద్ధరణ... లెబనాన్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, హెజ్‌బొల్లా కదలికలు... పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ భద్రతకు ఎదురవుతున్న సవాళ్లు.. మిడిల్ ఈస్ట్‌లో శాశ్వత శాంతిని నెలకొల్పడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఏది ఏమైనప్పటికీ తీవ్రమైన రాజకీయ, సైనిక విభేదాలు కొనసాగుతున్నప్పటికీ.. యుద్ధ వాతావరణాన్ని పక్కన పెట్టి ఇరు దేశాలు సంభాషణల ద్వారా పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేయడం ఒక సానుకూల పరిణామమని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సమావేశానికి సంబంధించిన వీడియోలు, వాటిపై వస్తున్న విభిన్న వ్యాఖ్యానాలు ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్నాయి.

# నెలకు జీతం రూ.3లక్షల 50వేలు.. డబ్బులు అస్సలు మిగలట్లే.. సలహాలు కోరిన బెంగళూరు టెక్కీ




నెలకు ముప్పై, నలభై వేలు సంపాదించేవారే జీతం చాలడం లేదు మహాప్రభో అని అంటుంటారు. అలాంటిది నెలకు ఏకంగా రూ.లక్షలకు లక్షలు జీతం చేతికి వస్తున్నా.. పైసా మిగలడం లేదని, భవిష్యత్తు తలుచుకుంటే వణుకు పుడుతోందని ఓ బెంగళూరు ఐటీ ఉద్యోగి పెట్టిన పోస్ట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. వినడానికి షాకింగ్‌గా ఉన్నా.. ఇది అక్షరాలా నిజం. బెంగళూరుకు చెందిన 34 ఏళ్ల ఓ టెక్కీ తన ఖర్చుల చిట్టాను రెడ్డిట్ లో షేర్ చేస్తూ పెట్టిన పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఏడాదికి రూ.96 లక్షల ప్యాకేజీ ఉన్నా కూడా నెలవారీ ఖర్చులు ముంచేస్తున్నాయంటూ అతడు రాసుకొచ్చిన స్టోరీ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

తనకు నాలుగేళ్ల ట్విన్స్ ఉన్నారని, ట్యాక్సులు అన్నీ పోను నెలకు రూ.3 లక్షల 50వేలు బేస్ శాలరీ వస్తుందని ఆ టెక్కీ వివరించాడు. మిగిలిన రూ.35 లక్షలు స్టార్టప్ కంపెనీకి చెందిన ఈసోప్స్ రూపంలో ఉన్నందున వాటిని లెక్కలోకి తీసుకోవడం లేదన్నాడు. ఇంత సంపాదిస్తున్నా నెలకి కేవలం రూ.45 వేల నుండి రూ.50 వేలు మాత్రమే మిగులుతున్నాయని ఆందోళన చెందాడు. తన నెలవారీ ఖర్చుల వివరాలను చూపిస్తూ.. హోమ్ లోన్ ఈఎంఐ రూ.80వేలు, కార్ లోన్ రూ.30వేలు, కవల పిల్లల కోసం డేకేర్, ప్రిస్కూల్ ఫీజుల కోసమే నెలకు రూ.50వేలు అవుతోందని చెప్పాడు. వీటికి తోడు పిల్లల కేర్ టేకర్ కోసం జీతం రూ.40వేలు, వంటమనిషికి రూ.6వేలు, కిరాణా సామాన్లకు రూ.20వేలు, జిమ్ ఖర్చులు రూ.8వేలు, కరెంట్, గ్యాస్ వంటి వాటికి రూ.15వేలు, ప్రయాణాలకు మరో రూ.40వేల వరకూ ఖర్చవుతున్నట్లు లెక్కలు చూపించాడు.

ప్రస్తుతం తన నెట్ వర్త్ రూ.3 కోట్లు ఉన్నప్పటికీ.. గత కొన్నేళ్లుగా డబ్బు సేవింగ్స్ పెరగడం లేదని వాపోయాడు. ఆఫీస్ పనితో తీవ్రమైన అలసట ఎదుర్కొంటున్నానని, ఒక మంచి బ్రేక్ తీసుకుందామన్నా ఈ భారీ ఖర్చులు చూసి భయమేస్తోందని అన్నాడు. ఒకవేళ పొరపాటున రేపు ఉద్యోగం పోతే తన పరిస్థితి ఏంటోనని నిరంతరం ఆందోళనతో బతుకుతున్నట్లు అతడు పేర్కొన్నాడు. ఈ రెడ్డిట్ పోస్ట్‌పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. కొందరు "నువ్వు కట్టే హోమ్ లోన్ ఈఎంఐ కూడా ఒక రకమైన స్థిరాస్తి పెట్టుబడే కదా, అంత కంగారు పడకు" అని సలహాలు ఇస్తుండగా.. మరికొందరు మీ అమ్మనాన్నలను బెంగళూరుకు రప్పించుకుంటే నానీ, డేకేర్ ఖర్చులు చాలా వరకు కలిసివస్తాయని ఐడియాలు ఇస్తున్నారు. అయితే మరికొందరు నెటిజన్లు మాత్రం ఈ పోస్ట్‌పై తీవ్రంగా స్పందిస్తూ.. నెలకు మూడున్నర లక్షల శాలరీ వస్తూ, రూ.3 కోట్ల ఆస్తి ఉన్న టెక్కీలే జాబ్ పోతే బతకలేనని ఇంతలా భయపడుతుంటే.. ఇక సాధారణ చిన్న ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇంత సంపాదిస్తూ కూడా లైఫ్ స్టైల్ ఇన్ఫ్లేషన్ మాయలో పడి చేతులారా ఒత్తిడి తెచ్చుకుంటున్నారని.. రేపు పొరపాటున లేఆఫ్స్ వస్తే ఇలాంటి వారి పరిస్థితి నిజంగానే దారుణంగా ఉంటుందని కామెంట్లు పెడుతున్నారు.

# భూమి మీద ఇండియన్ టెక్కీల కంటే చీప్ లేబర్ ఇంకెవ్వరూ ఉండరు.. నెట్టింట చిచ్చురేపిన వైరల్ పోస్ట్




భారతీయ ఐటీ రంగంలో వర్క్ కల్చర్, ప్రొడక్టివిటీ, హైశాలరీస్ గురించి సోషల్ మీడియాలో ఎప్పుడూ ఏదో ఒక చర్చ జరుగుతూనే ఉంటుంది. అయితే తాజాగా ఒక భారతీయ టెక్ ప్రొఫెషనల్ ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇండియన్ టెక్కీలకు ఉన్న క్రేజ్ వెనుక అసలు నిజం 'కష్టపడి పనిచేయడం' కాదని.. దానికి వేరే కారణాలు ఉన్నాయంటూ నిరాజ్ అనే టెక్కీ పెట్టిన పోస్ట్ ఐటీ ఉద్యోగుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఆ వైరల్ పోస్ట్‌లో నిరాజ్ చాలా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మన టెక్ ఉద్యోగులు 'హార్డ్‌వర్కర్స్' ఏమీ కాదు.. వారు ఈ గ్రహం మీద అత్యంత చౌకైన, చెప్పినట్లు వినే లేబర్ మాత్రమే అంటూ తన పోస్టులో రాశారు. గంటల తరబడి అదనంగా పనిచేయడం, వీకెండ్స్ డ్యూటీలు చేయడం, పండుగల సమయంలోనూ లాగిన్ అవ్వడం, అర్ధరాత్రి యూఎస్ క్లయింట్ కాల్స్ మాట్లాడటం వంటి వాటన్నింటినీ మనవాళ్లు అస్సలు ఎదురుచెప్పకుండా.. కనీసం కాదు లేదూ అనకుండా సైలెంట్‌గా ఒప్పుకుంటారని విమర్శించారు. చెప్పింది చెప్పినట్లు తలఊపటం తప్ప మనోళ్లు గొప్పోళేమీ కాదంటూ పెట్టిన పోస్టు చాలా మందికి కోపం తెప్పిస్తోంది. విదేశీ ఇంజనీర్లతో భారతీయ నిపుణులను పోలుస్తూ నిరాజ్ మరో ఆసక్తికరమైన పాయింట్ లేవనెత్తారు. విదేశాల్లోని ఇంజనీర్లు మనకంటే చాలా ఎక్కువ జీతాలు తీసుకుంటూనే.. తమ పర్సనల్ లైఫ్, ఆఫీస్ పనికి మధ్య బలమైన సరిహద్దులను మెయింటైన్ చేస్తారని చెప్పారు. మనకు టాలెంట్ పరంగా ఎలాంటి అడ్వాంటేజ్ లేదు.. కేవలం ఉద్యోగం కావాలనే ఆరాటం, నిరాశ మాత్రమే ఉందని అన్నారు. ఇదే అసలైన ఇండియన్ టెక్ స్టోరీ అంటూ నిరాజ్ తేల్చిచెప్పారు. ఈ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ కావడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా చీలిపోయి స్పందిస్తున్నారు. నిరాజ్ మాటలతో ఏకీభవించిన కొందరు.. "నిజమే, మనవాళ్లు పర్సనల్ లైఫ్ పాడవుతున్నా ఆఫీస్ వర్క్‌కు నో చెప్పలేకపోతున్నారు. లీవ్ పెట్టినా కూడా లాప్‌టాప్ ముందే కూర్చుంటున్నారు" అని చెప్పారు. అయితే మరికొందరు ఈ వాదనను వ్యతిరేకించారు. వెస్ట్రన్ దేశాలు, చైనాతో పోలిస్తే మనవాళ్లు ఆఫీసుల్లో ఎక్కువ గంటలు గడుపుతున్నప్పటికీ.. ప్రొడక్టివిటీ మాత్రం తక్కువగా ఉంటోందని ఒకరు కామెంట్ చేశారు. ఇంకొందరు మాత్రం భారతీయ టెక్కీల వర్క్ ఎథిక్స్‌ను సమర్థిస్తూ.. తీవ్రమైన పోటీని తట్టుకుంటూ, నిరంతరం కొత్త టెక్నాలజీలు నేర్చుకుంటూ ముందుకు సాగడం అంత సులువు కాదని అభిప్రాయపడ్డారు. ఏదేమైనా ఈ వైరల్ పోస్ట్ ప్రస్తుతం ఐటీ ఇండస్ట్రీలో ఎదురవుతున్న బర్న్‌అవుట్, ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై చర్చకు కారణంగా మారిపోయింది.

# చీ=Xలకు శుభవార్త.. డాలర్ డిపాజిట్లపై భారీ వడ్డీ ఆఫర్ ప్రకటించిన రిజర్వు బ్యాంక్.. డోన్ట్ మిస్




విదేశాల్లో కష్టపడి సంపాదిస్తూ.. తమ డాలర్లను ఎక్కడ దాచుకోవాలో తెలియక సతమతమవుతున్న చీ=Xలకు భారత రిజర్వు బ్యాంక్ ఒక అదిరిపోయే బంపర్ ఆఫర్ ప్రకటించింది. గ్లోబల్ మార్కెట్‌లో రూపాయి విలువ హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా.. తమ డాలర్లను భారత్‌లోనే భద్రంగా దాచుకుని, మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక లాభాలను ఆర్జించే సువర్ణావకాశాన్ని ఆర్‌బీఐ కల్పించింది. డాలర్ డిపాజిట్లపై ఏకంగా 6% నుంచి 7% పైగా వడ్డీని ఆఫర్ చేస్తూ రిజర్వు బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయం ఇప్పుడు ఎన్ఆర్ఐ వర్గాల్లో ఫుల్ క్రేజ్ తెచ్చిపెడుతోంది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు ఇంతకంటే గుడ్ న్యూస్ ఇంకేముంటుంది?

**భారీగా పెరిగిన వడ్డీ రేట్లు - అసలు స్కీమ్ ఇదే**

ఆర్‌బీఐ తన తాజా మానిటరీ పాలసీ రివ్యూలో ఫారిన్ కరెన్సీ నాన్-రెసిడెంట్ అంటే ఖీజచీ=(దీ) డిపాజిట్లపై ఒక సంచలన నిర్ణయం తీసుకుంది. 3 నుండి 5 ఏళ్ల కాలపరిమితితో.. సెప్టెంబర్ 30, 2026 లోపు చేసే కొత్త డిపాజిట్లపై విదేశీ మారకపు హెడ్జింగ్ ఖర్చులను పూర్తిగా ఆర్‌బీఐ భరిస్తుందని ప్రకటించింది. అంతేకాదు బ్యాంకులు ఈ డిపాజిట్లపై ఇవ్వగలిగే వడ్డీ రేట్ల పరిమితిని కూడా ఎత్తివేసింది. దీనివల్ల ప్రస్తుతం దేశంలోని ప్రముఖ బ్యాంకులు డాలర్ డిపాజిట్లపై ఏకంగా 6% వడ్డీని ఆఫర్ చేస్తుండగా, కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు.. ఉదాహరణకు ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ గరిష్ఠంగా 7.13% వరకు వడ్డీని అందిస్తున్నాయి. అమెరికా ట్రెజరీ బాండ్లపై వచ్చే 4-4.2% వడ్డీతో పోలిస్తే, భారత్‌లో దాదాపు 2 నుండి 3 శాతం అదనపు లాభం లభిస్తోంది.

**కరెన్సీ రిస్క్ లేదు.. పన్ను భారం అస్సలే లేదు**

సాధారణంగా ఎన్ఆర్ఈ డిపాజిట్లలో డబ్బులు దాచుకుంటే డాలర్లు రూపాయిల్లోకి మారతాయి. దీనివల్ల రూపాయి విలువ పడిపోయినప్పుడు నష్టం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ ఖీజచీ=(దీ) డిపాజిట్ల స్పెషాలిటీ ఏంటంటే.. మీరు ఏ కరెన్సీలో డిపాజిట్ చేస్తారో, మెచ్యూరిటీ తర్వాత వడ్డీతో సహా అదే కరెన్సీలో డబ్బులు మీకు తిరిగి వస్తాయి. అంటే రూపాయి హెచ్చుతగ్గుల రిస్క్ అస్సలు ఉండదు. అన్నింటికీ మించి ఈ డిపాజిట్లపై వచ్చే వడ్డీకి భారతదేశంలో ఎలాంటి టాక్స్ కట్టాల్సిన అవసరం లేదు. అలాగే ఈ మొత్తాన్ని పూర్తిగా విదేశాలకు తిరిగి తీసుకెళ్లే సదుపాయం కూడా ఉంది. ఎన్ఆర్ఐలు, ఓసీఐలు, పీఐఓలు కేటగిరీలకు చెందిన వ్యక్తులుఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.

**గల్ఫ్, సింగపూర్ ఎన్ఆర్ఐలకు జాక్‌పాట్**

ఈ స్కీమ్ వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐలందరికీ లాభమే అయినప్పటికీ.. గల్ఫ్ దేశాలైన యుఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్ తో పాటు సింగపూర్‌లలో ఉండే వారికి ఇది ఒక జాక్‌పాట్ లాంటిదని చెప్పాలి. ఎందుకంటే ఈ దేశాల్లో వ్యక్తిగత ఆదాయం, డెట్ ఇన్‌స్ట్రుమెంట్స్‌పై పన్నులు ఉండవు. ఇక్కడ లభించే 6-7% వడ్డీ, సాధారణంగా లభించే 9% ప్రీ-టాక్స్ రిటర్న్‌తో సమానం. అమెరికా, యూకే వంటి దేశాల్లో ఉండే ఎన్ఆర్ఐలకు అక్కడి స్థానిక పన్ను నిబంధనలు వర్తించినప్పటికీ.. యూఎస్ ట్రెజరీ కంటే 2% అదనపు లాభం ఉండటం వల్ల వారికి కూడా ఇది బెస్ట్ ఆప్షన్ కానుందని నిపుణులు అంటున్నారు.

**స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్ చేయండి..**

ఈ అదిరిపోయే ఆఫర్ కేవలం సెప్టెంబర్ 30, 2026 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఆ తర్వాత ఆర్‌బీఐ హెడ్జింగ్ ఖర్చుల మద్దతును నిలిపివేస్తే బ్యాంకులు ఇంతటి భారీ వడ్డీ రేట్లను కొనసాగించలేవు. అయితే పాత ఎన్ఆర్ఈ డిపాజిట్లను ముందే విత్‌డ్రా చేసుకుంటే పెనాల్టీలు పడతాయి కాబట్టి.. ప్రస్తుతానికి మీ వద్ద ఉన్న సేవింగ్స్ మొత్తాలను ఈ స్కీమ్‌కు మళ్లించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. భారత్‌లో రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో పెట్టుబడి పెట్టి ఇబ్బంది పడేకంటే.. ఎలాంటి రిస్క్ లేని ఈ డాలర్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడం ఎన్ఆర్ఐలకు అత్యంత సురక్షితమైన, లాభదాయకమైన మార్గం అని చెప్పుకోవచ్చు.

## మళ్లీ రేసు మట్నడలు పెట్టిన గోల్డ్.. సోమవారం గ్రాముకు ఎంత పెరిగిందంటే..?



ఇరాన్ అమెరికా మధ్య శాంతి చర్చలు దాదాపు చివరి దశకు చేరుకుంటున్న వేళ బులియన్ మార్కెట్లలో బూమ్ మళ్లీ స్టార్ట్ అయ్యేలా కనిపిస్తోంది. అయితే అమెరికా డాలర్ బలంగా ఉండటం కొంత మేర ఈ దూకుడుకు కట్టడి వేస్తోందని నిపుణులు అంటున్నారు. అయినప్పటికీ గడచిన 15 రోజులుగా తగ్గిన గోల్డ్ రేట్లు తిరిగి పుంజుకోవటం ఆందోళన కలిగిస్తోంది రిటైల్ కొనుగోలుదారులకు. ఈ క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజా ధరలను పరిశీలించి షాపింగ్ చేయటం బెటర్. జూన్ 22న బంగారం రేట్లు పెరిగాయి. జూన్ 21 కంటే గ్రాముకు 24 క్యారెట్ల బంగారం రేటు దేశవ్యాప్తంగా గ్రాముకు రూ.43 పెరిగింది. దీంతో హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల్లో స్వచ్ఛమైన బంగారం రేటు రూ.14వేల 651గా కొనసాగుతోంది. ఈ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం రేటు గ్రాముకు రూ.13వేల 430గా కొనసాగుతోంది. సోమవారం రోజున వెండి రేట్ల విషయానికి వస్తే.. జూన్ 22, 2026న దేశవ్యాప్తంగా స్థిరంగా కొనసాగుతున్నాయి. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడపలో కేజీ స్వచ్ఛమైన వెండి రేటు కేజీకి రూ.2లక్షల 55వేలుగా ఉంది. అంటే గ్రాము దాదాపు రూ.255 దగ్గర ఉంది.

## ఇరాన్ - అమెరికా చర్చలపై మార్కెట్ ఫోకస్... కొనుగోలుదారులుగా మారిన ఎఫ్ఐఐలు



న్యూఢిల్లీ: ఈ వారం స్టాక్ మార్కెట్ డైరెక్షన్‌ను ప్రధానంగా అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు, అంతర్జాతీయ ముడి చమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల (ఎఫ్ఐఐల) పెట్టుబడులు నిర్ణయిస్తాయని ఎనలిస్టులు పేర్కొన్నారు. గత కొన్ని సెషన్లుగా ఎఫ్ఐఐలు కొనుగోలు జరుపుతున్నారు. శుక్రవారం నికరంగా రూ.4,859 కోట్ల విలువైన షేర్లు కొన్నారు. దీంతో పాటు దేశవ్యాప్తంగా వర్షాల విస్తరణ, రుతుపవనాల గమనాన్ని కూడా ఇన్వెస్టర్లు జాగ్రత్తగా గమనించనున్నారు. కాగా, మొహర్రం పండగ సందర్భంగా శుక్రవారం మార్కెట్లకు సెలవు ఉండటంతో ఇది కేవలం నాలుగు రోజుల ట్రేడింగ్ వారమే కానుంది. టారిఫ్‌ల ప్రభావం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు.. వంటి రెండు పెద్ద ప్రతికూలతలు ఇప్పుడు క్రమంగా తొలగిపోతున్నాయని, దీంతో మార్కెట్ పెరుగుతోందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అభిప్రాయపడ్డారు. గత వారంలో అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం కారణంగా బీఎస్ఈ సెన్సెక్స్ 1,274.95 పాయింట్లు (1.68శాతం) లాభపడింది. ఈ వారం మార్కెట్లో కొంతవరకు 'వేచి చూసే ధోరణి' వ్యూహం కొనసాగే అవకాశం ఉంది.

## ఐపీఓ మార్కెట్‌లో జోష్... ఈ వారం ఇన్వెస్టర్ల ముందుకు మూడు కంపెనీలు




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడం, అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం ఏర్పడటంతో దేశీయ ప్రైమరీ మార్కెట్ (ఐపీఓ మార్కెట్) మళ్లీ పుంజుకుంది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలోపేతం కావడంతో ఈ వారం మూడు ప్రధాన కంపెనీలు తమ ఐపీఓలను ప్రారంభించనున్నాయి. మరికొన్ని మెగా ఐపీఓలు కూడా లైన్‌లో ఉన్నాయి.

వాటర్‌వేస్ లీజర్ టూరిజం : విలాసవంతమైన క్రూయిజ్ లైనర్ 'కార్డెలియా క్రూయిజెస్'ను ఆపరేట్ చేస్తున్న ఈ కంపెనీ, ఐపీఓ ద్వారా రూ. 585 కోట్లను సేకరించాలని చూస్తోంది. ఈ పబ్లిక్ ఇష్యూ జూన్ 23న ప్రారంభమై జూన్ 25న ముగుస్తుంది. ఐపీఓ ప్రైస్ బ్యాండ్‌ను రూ. 769-- 808 గా నిర్ణయించారు. ఇది పూర్తిగా ఫ్రెష్ ఇష్యూ మాత్రమే. సేకరించిన నిధులను లీజు చెల్లింపులు, కంపెనీ విస్తరణకు వాడనున్నారు.

**అద్విత్ జ్యూయెల్స్ :** జైపూర్‌కు చెందిన ఈ కంపెనీ సాంప్రదాయ హ్యాండ్‌క్రాఫ్టెడ్ 'పోల్కి', 'కుందన్' ఆభరణాలను తయారు చేస్తోంది. రూ. 165.16 కోట్ల విలువైన ఈ ఇష్యూ కూడా జూన్ 23 నుంచి జూన్ 25 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంటుంది. ప్రైస్ బ్యాండ్‌ను షేరుకు రూ. 130 --- రూ. 138 గా ఫిక్స్ చేశారు. ఇందులో 1.20 కోట్ల కొత్త ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నారు.

**సీఎస్ఎమ్ టెక్నాలజీస్:** ఈ కంపెనీ ఐటీ సొల్యూషన్స్, టెక్నాలజీ సర్వీస్‌లను అందిస్తోంది. ఈ ఇష్యూ ద్వారా రూ. 146 కోట్లను సేకరించాలని కంపెనీ చూస్తోంది. ఈ ఐపీఓ జూన్ 24న తెరుచుకుని జూన్ 27న ముగుస్తుంది. ఒక్కో షేరు రూ. 107-- - రూ. 113 రేంజ్‌లో అందుబాటులో ఉంటుంది.

నాక్ ప్యాకేజింగ్: ప్యాకేజింగ్ రంగంలోని ఈ సంస్థ వచ్చే వారం తన రూ. 475 కోట్ల ఐపీఓ కోసం ప్రైస్ బ్యాండ్ ప్రకటించనుంది. గుజరాత్‌లో కొత్త ప్లాంట్ ఏర్పాటుకు ఈ నిధులను కేటాయించనుంది.

**ఐపీఓకి రెడీ..**

క్విక్ కామర్స్ యూనికార్న్ జెప్టో మార్కెట్ నుంచి ఏకంగా రూ. 10 వేల కోట్లకు పైగా సేకరించడానికి సిద్ధమవుతోంది. ఎస్‌బీఐ ఎంఎఫ్ వచ్చే నెలలో రూ. 13 వేల కోట్ల భారీ పబ్లిక్ ఇష్యూను తీసుకురానుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ , రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన జియో ప్లాట్‌ఫామ్స్ కూడా తమ ఐపీఓ డ్రాఫ్ట్ పేపర్లను సెబీకి సమర్పించాయి.

# ఒత్తిడికి చిత్తవ్వొద్దు

## ఇది ఒత్తిడి అవగాహన మాసం

అంతా ఒత్తిడికి గురయ్యేవాళ్లమే. సమయానికి పని పూర్తి కానప్పుడో, వేళకు రైలు స్టేషన్‌కు చేరనప్పుడో ఎంతో కొంత ఒత్తిడి సహజం. ఇది పనులు త్వరగా పూర్తి కావటానికి చోదకశక్తిగానూ పనిచేస్తుంది. కానీ తరచూ, అదేపనిగా ఒత్తిడికి లోనవటమే సమస్య. తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఇది మానసిక, శారీరక సమస్యలకూ దారితీస్తుంది. కాబట్టి నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడికి చిత్తవ్వకుండా, దాన్ని ఎదుర్కొనే ధీరత్వం సాధించటం తక్షణావసరంగా మారింది.

తొలిసారి ఇంటర్వ్యూకు హాజరైనప్పుడు ఎలా అనిపించిందో ఒకసారి గుర్తుతెచ్చుకోండి. గుండె దడదడమని కొట్టుకోవటం, ఒళ్లంతా చెమటలు పట్టటం గమనించే ఉంటారు. దీనికి కారణం మనసు, శరీరం ఒత్తిడికి గురికావటమే. నిజానికిది మానవ పరిణామక్రమంలో భాగంగానే మనకు అబ్బుతూ వచ్చింది. అప్పటి సంచార జీవనంలో ఎక్కడి నుంచి ఏ క్రూరమృగం దాడిచేస్తుందో, ఎప్పుడే ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి. వీటిని ఎదుర్కోవటమో లేదా అక్కడి నుంచి పారిపోవటమో తప్ప మరో మార్గం లేదు. ఇలాంటప్పుడు ఒంట్లో స్వయంచాలిత ప్రతిస్పందన ప్రేరేపితమై అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లు పెద్ద ఎత్తున విడుదలయ్యేలా చేస్తుంది. దీంతో గుండె వేగం, రక్తపోటు, శక్తి, అప్రమత్తత పెరుగుతాయి. ఇవి ప్రమాదాల నుంచి త్వరగా బయటపడటానికి లేదా వాటిని ఎదుర్కోవటానికి తోడ్పడతాయి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులేవీ లేవు గానీ రోజూ బోలెడన్ని సవాళ్లను ఎదుర్కొంటూనే ఉంటాం. ప్రాజెక్టు గడువు సమీపించటం, వేళకు ఆఫీసుకు చేరకపోవటం, ఇంటి-ఆఫీసు పనుల మధ్య సమన్వయం కుదరకపోవటం, పిల్లల సంరక్షణ వంటివన్నీ నిత్యం ఎదురయ్యేవే. సహజ రక్షణ వ్యవస్థ వీటిని కూడా ప్రమాదాలుగానే భావించి, అప్రమత్తంగా ఉండేలా చేస్తోంది. ఇది కొత్త పరిస్థితులకు సర్దుకుపోవటానికి, పనులు త్వరగా పూర్తి చేయటానికి తోడ్పడే మాట నిజమే. కానీ కొందరు దీన్ని తట్టుకోలేక, దీర్ఘకాలంగా ఇబ్బంది పడుతుంటారు.

**కారణాలేంటి?**

ఒత్తిడికి ఇదమిత్థమైన కారణాలంటూ ఏవీ లేవు. కొత్త, అనూహ్య పరిస్థితులను, సవాళ్లను ఎదుర్కోవటానికి దారితీసేవి ఏవైనా దీనికి కారణం కావొచ్చు. మచ్చుకు కొన్ని కారణాలు ఇవీ..

దీర్ఘకాల జబ్బులు లేదా ఆత్మీయులను కోల్పోవటం
విడాకులు తీసుకోవటం
ఆర్థిక ఇబ్బందులు
కొత్త ప్రాంతాలు లేదా ఇళ్లకు మారటం
ఉద్యోగ విరమణ
పరీక్ష, ఇంటర్వ్యూలకు హాజరు కావటం
స్నేహితులు, ఆత్మీయులతో వాగ్వాదం
తక్కువ సమయంలో పనులు పూర్తి చేయాల్సి రావటం.

**చుట్టుముట్టే సమస్యలు**

అదేపనిగా ఒత్తిడికి గురైతే ఆరోగ్యం దెబ్బతింటుంది. అప్పటికే ఉన్న సమస్యలు తీవ్రం కావొచ్చు.

రోగనిరోధక వ్యవస్థ అస్తవ్యస్తం కావటం వల్ల కీళ్ల నొప్పులు, తీవ్ర నిస్సత్తువ, సొరియాసిస్ వంటి సమస్యలు తలెత్తొచ్చు.

జీర్ణకోశ వ్యవస్థ ప్రభావితమై బరువు పెరగటం లేదా తగ్గటం, జీర్ణాశయంలో పుండ్లు, పేగు పూత వంటివి బయలు దేరొచ్చు.

గుండె రక్తనాళాల వ్యవస్థ ప్రభావితమైతే అధిక రక్తపోటు, గుండె దడ ఇబ్బంది పెట్టొచ్చు.

పునరుత్పత్తి వ్యవస్థ మీద పడే దుష్ప్రభావంతో జననాంగ ఇన్‌ఫెక్షన్లు, అండాశయాల్లో తిత్తులు, సంతానం కలగకపోవటం వంటి సమస్యలు బయలుదేరొచ్చు.

మానసిక సామర్థ్యం తగ్గటంతో మితిమీరిన కోపం, ఇతరులను దూషించటం, అతిగా తినటం, మాదక ద్రవ్యాల అలవాట్లకు లోనవటం వంటి విపరీత పరిణామాలకు దారితీయొచ్చు. ఒత్తిడి తీవ్రమైతే ఆందోళన, కుంగుబాటు వంటి సమస్యలూ తలెత్తొచ్చు.

**మంచీ చెడూ**

అన్నిసార్లూ ఒత్తిడి చేటు చేస్తుందనుకోవటానికి లేదు. మంచీ చేస్తుంది. పరీక్షలకు ముందు ఒత్తిడి మూలంగా బాగా చదువుకొని మార్కులు ఎక్కువ తెచ్చుకోవచ్చు. బాస్ తిడతాడనే భయంతో మరింత త్వరగా, సమర్థంగా పనిచేయొచ్చు. ఇది మంచి రకం. కానీ అదే భయంతో చదవలేక, పరీక్షలు రాయలేక, పని చేయలేకపోతే చెడ్డ ఒత్తిడిగా పరిణమిస్తుంది. ప్రతికూల అంశాలే కాదు, కొన్నిసార్లు సానుకూల అంశాలూ ఒత్తిడిని కలగజేయొచ్చు. ఉదాహరణకు- ఉద్యోగం రాకపోతేనే కాదు, ఉద్యోగం వచ్చిన తర్వాత ఆఫీసులో కొత్త వాతావరణానికి అలవాటు పడటమూ ఒత్తిడికి దారితీయొచ్చు. వేర్వేరు సందర్భాల్లో వేర్వేరు సవాళ్లను ఎదుర్కోవాల్సి రావటమే దీనికి కారణం. పెద్ద విషయాలే కాదు, చిన్నవీ ఒత్తిడిని కలగజేయొచ్చు. ఆఫీసుకు చేరటం ఆలస్యమైందనుకోండి. రోజూ చేసే ఇంటి పనులు, పిల్లలను బడికి పంపటం, ట్రాఫిక్ జామ్ వంటి చిన్న చిన్న విషయాలూ పెద్ద సమస్యగా మారొచ్చు.

**ఒక్కొక్కరిలో ఒక్కోలా**

ఒత్తిడి అందరిలో ఒకేలా ఉండదు. ఒక్కొక్కరిలో ఒక్కోలా కనిపిస్తుంటుంది. ఒకే సందర్భం ఒకరిని ఒత్తిడికి గురిచేస్తే, మరొకరికి మామూలుగానే అనిపించొచ్చు. ఇది వారి మానసిక, శారీరక ఆరోగ్యం, సామాజిక సంబంధాలు, ఆర్థిక దన్ను, అలవాట్ల వంటి రకరకాల అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు- చాలాకాలంగా కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారికి చిన్న ఒత్తిడైనా పెద్దగా తోస్తుంది. ఎందుకంటే వాళ్ల శక్తి అంతా నొప్పులను భరించటానికే సరిపోతుంది. అలాగే నలుగురితో కలివిడిగా ఉండేవారితో పోలిస్తే ఒంటరిగా ఉండేవారిలో ఒత్తిడి ఎక్కువ. వేళకు పడుకోవటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, రోజూ వ్యాయామం చేసేవారి శరీరం ఒత్తిడిని సమర్థంగా ఎదుర్కోవటానికి సన్నద్ధంగా ఉంటుంది. అదే బద్ధకంగా గడపటం, మద్యం తాగటం వంటి అనారోగ్యకర అలవాట్లు గలవారు త్వరగా ఒత్తిడికి గురవుతుంటారు.

**లక్షణాలు రకరకాలు**

ఒత్తిడికి ప్రత్యేక లక్షణమంటూ ఉండదు. ఇవి శారీరకంగా, మానసికంగా, అలవాట్లు-ప్రవర్తన పరంగానూ బయటపడుతుంటాయి.

శారీరక లక్షణాలు: తలనొప్పి, ఒళ్లు నొప్పులు, ఛాతీనొప్పి లేదా గుండెదడ, నిస్సత్తువ, నిద్ర సరిగా పట్టకపోవటం లేదా అతిగా నిద్రించటం, తల తేలిపోవటం, వణుకు, రక్తపోటు పెరగటం, కండరాల బిగువు, పళ్లు కొరకటం, జీర్ణ సమస్యలు, శృంగార సామర్థ్యం తగ్గటం, రోగనిరోధక వ్యవస్థ బలహీనం కావటం.

మానసిక లక్షణాలు: విచారం, బాధ, నిరాశ, చిరాకు, ఆందోళన, కుంగుబాటు, ఉన్నట్టుండి భయాలు పుట్టటం.

ప్రవర్తన లక్షణాలు: ఎక్కువ లేదా తక్కువగా తినటం, అతిగా మద్యం తాగటం, సిగరెట్లు కాల్చటం, జూదం ఆడటం, అనవసరంగా షాపింగ్ చేయటం, అదేపనిగా ఇంటర్నెట్ బ్రౌజింగ్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడటం.

దద్దు: కొందరికి ఒత్తిడి మూలంగా చర్మం మీద పొక్కులతో కూడిన దద్దు రావొచ్చు. దీంతో దురద, మంట, బాధ ఇబ్బంది పెడతాయి. ఇది మగవారిలో కన్నా ఆడవారిలో ఎక్కువ.

ఎలా ఎదుర్కోవాలి?

కారణాన్ని గుర్తించటం: రోజంతా మానసిక స్థితి ఎలా ఉందో ఓసారి పరిశీలించుకోవాలి. ఒకవేళ ఒత్తిడికి గురైతే దానికి కారణమేంటి? అప్పటి ఆలోచనలేంటి? మానసిక స్థితి ఎలా ఉంది? అనేవి కాగితం మీద రాసుకోవాలి. కారణాన్ని గుర్తించాక, దాన్ని ఎదుర్కోవటానికి ప్రయత్నించాలి. సమంజసమైన అంచనాలను నిర్ణయించుకోవాలి.

ప్రణాళికా బద్ధంగా: రోజువారీ పనులైనా, ఆఫీసు వ్యవహారాలైనా ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. ఆరోజు చేయాల్సిన పనుల జాబితాను రాసుకొని, ముఖ్యమైనవేంటో గుర్తించాలి. దీంతో హడావుడి పడకుండా అన్ని పనులు పూర్తి చేసుకోవచ్చు.

కంటి నిండా నిద్ర: రాత్రిపూట 7 నుంచి 9 గంటల సేపు నిద్రపోవాలి. ఒకవేళ నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే వేళకు పడుకోవటం, లేవటం.. వ్యాయామం చేయటం, రోజంతా చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలి.

చింతించటం మానెయ్యాలి: కొన్ని పనులు మన చేతుల్లో ఉండవు. దాని అంగీకరించటం అలవాటు చేసుకోవాలి. వాటిని చేయనంత మాత్రాన ప్రపంచమేమీ మునిగిపోదని గుర్తించాలి. వాటి కోసం చింతించటం మానేసి, ప్రశాంతంగా ఉండటం అలవరచుకోవాలి.

వీలైనంత మెరుగ్గా: ప్రతి పనినీ ఫర్‌ఫెక్ట్‌గా చేయాలనే ఆలోచన పెట్టుకోవద్దు. ఏదీ పూర్తి ఫర్‌ఫెక్ట్‌గా ఉండదు. ఎంత చేసినా ఇంకా చేయటానికి ఎంతో కొంత అవకాశం ఉంటూనే ఉంటుంది. కాబట్టి వీలైనంత బాగా చేయటం మీద దృష్టి సారించండి. ఇతరులు ఏమనుకున్నా మీ కృషిని మీరే అభినందించుకోండి.

సానుకూల దృక్పథం: ప్రతికూల భావనలను పక్కకు పెట్టి, సానుకూల భావనలను పెంచుకోవాలి. అసాధ్యమని ముందే అనుకుంటే ఏ పనీ ముందుకు సాగదని గుర్తుంచుకోవాలి. ఇది ఒత్తిడికి దారితీస్తుంది. 'నేను చేయగలను' అని ప్రయత్నిస్తే తప్పకుండా పురోగతి కనిపిస్తుంది. అనవసర ఒత్తిడికి అవకాశముండదు.నవ్వితే మేలు: నవ్వు మనసుకు ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బాధలను దూరం చేస్తుంది. వీలున్నప్పుడల్లా నలుగురితో జోక్స్ వేయటం, ఇతరులు వేసే జోక్స్‌కు మనసారా స్పందించటం మంచిది. నలుగురిలో ఉన్నా, ఒంటరిగా ఉన్నా గట్టిగా నవ్వటానికి భయపడకండి. నవ్వు తెప్పించే కథలు చదవటం, వీడియోలు చూడటం మేలు.

బలమైన సంబంధాలు: స్నేహితులు, బంధువులు ఇచ్చే భరోసానే వేరు. కష్ట కాలంలో ఆదుకునేవారు తోడుగా ఉన్నారనే ఆలోచనే కొండంత బలాన్నిస్తుంది.

# చికెన్‌లో నిమ్మరసం పిండుకుంటే..



చికెన్‌లో నిమ్మరసం పిండుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై చాలామందికి అనుమానాలున్నాయి. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం.. చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం ఆరోగ్యానికి మంచిది. నిమ్మలోని ఆమ్లత్వం చికెన్‌లోని ప్రొటీన్లను విచ్ఛిన్నం చేసి మాంసాన్ని మరింత మృదువుగా చేస్తుంది. సిట్రిక్ యాసిడ్ వల్ల ప్రొటీన్లు చిన్న కణాలుగా విడిపోయి, చికెన్ త్వరగా జీర్ణం అవ్వడానికి తోడ్పడుతుంది. చికెన్.. అనగానే.. నాన్‌వెజ్ ప్రియులు లొట్టలేసుకుంటూ మరి తింటారు.. చికెన్ లో ప్రోటీన్ తోపాటు ఎన్నో పోషకాలు దాగున్నాయి. అయితే.. చికెన్ కాంబినేషన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలంటూ డైటీషియన్లు తరచూ హెచ్చరిస్తుంటారు. కోడి మాంసంతో కలిపి కొన్ని పదార్థాలను తినకూడదని.. దీనివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చని పేర్కొంటున్నారు. అయితే.. చికెన్‌లో నిమ్మకాయ రసం పిండుకోవచ్చా లేదా అనే అనుమానం చాలామందిలో ఉంటుంది. చికెన్‌ను వండే ముందు మసాలాలు కలిపేటప్పుడు లేదా వండిన తర్వాత తినే సమయంలో నిమ్మరసాన్ని తరచుగా వాడుతుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చికెన్‌లో నిమ్మరసం పిండుకోవడం ఆరోగ్యానికి మంచిదే కాకుండా, అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల అందులోని ఆమ్లత్వం ప్రొటీన్లను విచ్ఛిన్నం చేస్తుంది. నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ కారణంగా ప్రొటీన్లు చిన్న చిన్న కణాలుగా విడిపోవడంతో, చికెన్ మరింత మృదువుగా తయారవుతుంది. ఇది ఆహారం తీసుకున్న తర్వాత చికెన్ త్వరగా జీర్ణం అవ్వడానికి గణనీయంగా ఉపయోగపడుతుంది. చికెన్ తినేటప్పుడు కొందరు జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటుంటారు. నిమ్మరసం పిండుకొని తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. కొంతమంది చికెన్‌ను స్కిన్‌తో సహా తినడానికి ఇష్టపడతారు. అలాంటి వారికి కూడా నిమ్మరసం ప్రయోజనకరంగా ఉంటుంది. చికెన్ స్కిన్ నుంచి వచ్చే కొవ్వును సమతుల్యం చేయడంలో నిమ్మరసం సహాయపడుతుంది, తద్వారా శరీరంలో కొలెస్ట్రాల్ పెరగకుండా నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదనంగా, చికెన్‌ను వండే ముందు మేరినేట్ చేసేటప్పుడు నిమ్మరసం కలుపుతారు. ఇది చికెన్ సరిగ్గా ఉడకడానికి దోహదపడుతుంది. నిమ్మలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. ఈ విటమిన్ సి, ఆహారం నుండి ఐరన్‌ను గ్రహించడానికి శరీరానికి అత్యవసరం. చికెన్‌లో లీన్ ప్రొటీన్, విటమిన్స్ బీ6, బీ12, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. కాల్షియం కూడా చికెన్‌లో ఉంటుంది. వీటిని శరీరం సమర్థవంతంగా గ్రహించడానికి విటమిన్ సి అవసరం. అందువల్ల, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల పోషక విలువలు మరింత పెరుగుతాయి. మొత్తంగా చూస్తే, చికెన్‌లో నిమ్మరసం కలుపుకోవడం వల్ల ఎలాంటి ప్రతికూల ప్రభావాలు ఉండవని, బదులుగా మాంసం మృదువుగా మారడం, జీర్ణక్రియ మెరుగుపడటం, కొలెస్ట్రాల్ నియంత్రణ, పోషకాల శోషణ పెరగడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలే కలుగుతాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

# సవాళ్లను ఎదుర్కొంటేనే విజయం?



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే ఆ రోజు పూర్తి చేయాల్సిన పనుల గురించి మన మెదడు ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుంటుంది. లక్ష్యం చిన్నదైనా పెద్దదైనా ఒకసారి నిర్ణయం తీసుకున్న తర్వాత విజయం లభించే వరకు అదే ఉత్సాహాన్ని, పట్టుదలను కొనసాగించడం చాలా ముఖ్యం. అప్పుడే మనం అనుకున్న గమ్యాన్ని చేరుకోగలం. జీవితంలో అడ్డంకులు ఎదురవ్వడం సహజం, మనం ఒకటి తలిస్తే దైవం మరొకటి తలచినట్లు పరిస్థితులు తారుమారు కావచ్చు. అటువంటి సమయాల్లో నిరాశ చెందకుండా పట్టుదలతో పోరాడి చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకుండా ముందుకు సాగాలి. ఓటమి అంచుల్లో ఉన్నప్పుడు కూడా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే విజయం మన సొంతం అవుతుంది. జీవితంలో విజయం సాధించాలంటే కేవలం కలలు కనడం సరిపోదు, వాటిని నిజం చేసుకునే క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ఒక్కోసారి పరిస్థితులు అనుకూలించక అలసట కలగవచ్చు, కానీ ఆ సమయంలోనే మనలోని అంతర్గత శక్తిని బయటకు తీయాలి. గోమతి అనే మహిళ జీవితంలో జరిగిన సంఘటన దీనికి చక్కని ఉదాహరణగా నిలుస్తుంది.

ఆమె 1979లో మదురై కామరాజ్ యూనివర్సిటీలో డిగ్రీలో చేరారు. ఉత్సాహంగా చదువు మొదలుపెట్టిన కొద్ది రోజులకే అనారోగ్య సమస్యల వల్ల చదువు ఆపేయాల్సి వచ్చింది. ఒక ఏడాది వృధా అయిందని బాధపడుతున్న సమయంలో, యూనివర్సిటీ నుండి పొరపాటున వచ్చిన ఒక పరీక్షా దరఖాస్తు ఆమె జీవితాన్ని మార్చేసింది. ఆ అవకాశాన్ని వదులుకోకుండా భర్త అనుమతితో కేవలం మూడు నెలల కఠోర శ్రమతో పరీక్షలు రాసి విజయం సాధించారు. ఫలితంగా ఆమె అనుకున్నట్లుగానే పట్టభద్రురాలిగా గుర్తింపు పొందారు. మనకు ఎటువంటి ప్రతిభ లేదని చాలామంది ఫిర్యాదు చేస్తుంటారు, కానీ ప్రతి మనిషిలోనూ ఒక ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుంది. దానిని గుర్తించి అంకితభావంతో కృషి చేస్తే లక్ష్యం మన చెంతకు చేరుతుంది. ఏదైనా పనిని ప్రారంభంలో కష్టంగా అనిపించినా ఇష్టంతో చేయడం మొదలుపెడితే అందులో వేగంగా పురోగతి సాధించవచ్చు. లక్ష్య సాధనలో సమయం చాలా విలువైనది, అన్ని పనులను మనమే చేయాలని అనుకోకుండా బాధ్యతలను పంచుకోవడం వల్ల సమయం ఆదా అవుతుంది. జీవిత ప్రయాణంలో మనం తప్పుడు మార్గంలో వెళ్తున్నామని తెలిసిన వెంటనే సరిదిద్దుకోవాలి. తప్పుడు బస్సు ఎక్కామని తెలిసినప్పుడు తదుపరి స్టాప్‌లోనే దిగిపోవడం తెలివైన పని, లేదంటే మరింత సమయం వృధా అవుతుంది. అలాగే శారీరక దృఢత్వం కోరుకునే వారు బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి నడకను అలవాటు చేసుకోవాలి. అది ఇంటిని శుభ్రం చేయడం వంటి చిన్న పని అయినా, ఇల్లు కట్టడం వంటి పెద్ద పని అయినా ఏకాగ్రతతో చేస్తే విజయం లభిస్తుంది. మీ లక్ష్యంపై దృష్టి సారించి ప్రపంచాన్ని జయించండి. నిరంతర కృషి, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవడమే మిమ్మల్ని ఉన్నత స్థానంలో నిలబెడతాయి. మీ ప్రతిభను నమ్మి ఇష్టంతో పని చేయండి, విజయం మీ ముంగిట ఉంటుంది.

# జీన్స్‌ను ఎన్ని రోజులకోసారి ఉతకాలి



జీన్స్ ఒక స్టైలిష్, సౌకర్యవంతమైన వస్త్రం. పురుషులు, మహిళలూ.. చిన్నా పెద్దా అంతా జీన్స్ ను ఇష్టంగా ధరిస్తారు.. అయితే, వాటిని ఎప్పుడు ఉతకాలో చాలా మందికి గందరగోళంగా ఉంటుంది. జీన్స్.. జీన్స్.. జీన్స్.. చిన్నా పెద్దా అందరూ ఇష్టపడే.. స్టైలిష్, సౌకర్యవంతమైన వస్త్రం.. ఈ రోజుల్లో జీన్స్ కేవలం ఒక దుస్తువు మాత్రమే కాకుండా.. అవి ప్రతి ఒక్కరి దైనందిన జీవనశైలిలో ఒక అంతర్భాగంగా మారాయి. కాలేజీ అయినా, ఆఫీసు అయినా, లేదా సాధారణంగా బయటకు వెళ్ళినా, సరిగ్గా సరిపోయే ఒక జీన్స్ ప్యాంటు ప్రతి సందర్భంలోనూ స్టైల్, సౌకర్యం రెండింటినీ అందిస్తుంది. కానీ వాటిని తరచుగా లేదా తప్పుగా ఉతకడం అందరూ చేసే సాధారణ పొరపాటు.. ఇలా చేయడం వల్ల జీన్స్ దుస్తులు ముందుగానే చినిగిపోతాయి.. లేదా రంగు మారి పాలిపోయి కనిపిస్తుంది. చాలా మంది జీన్స్ వేసుకున్న ప్రతిసారీ ఉతకాలని అనుకుంటారు.. మరికొందరు వారాలు లేదా నెలల తరబడి వాటిని ఉతకకుండా ఉంటారు. నిజం ఏమిటంటే, జీన్స్ మన్నిక, ఫిట్, రంగును కాపాడుకోవడానికి వాటిని సరైన పద్ధతిలో జాగ్రత్తగా చూసుకోవడం, సరైన సమయంలో ఉతకడం చాలా కీలకం.. జీన్స్ ఇతర దుస్తుల కంటే చాలా దృఢంగా ఉంటాయి.. కానీ అంతమాత్రాన వాటిని ఎలా పడితే అలా ఉతకకూడదు. పదేపదే ఉతకడం వల్ల రంగు వెలిసిపోవడం, బట్ట వదులుగా మారడం, సరిగ్గా సరిపోకపోవడం జరగవచ్చు. నిజానికి, జీన్స్‌ను ఎప్పుడు ఉతకాలి అనేది.. మీరు వాటిని ఎంత తరచుగా ధరిస్తారు, వాతావరణం, మీరు వాటిని ఎంతగా వాడుతున్నారు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో చాలా మంది ఫ్యాషన్ నిపుణులకు భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ, బ్రిటిష్ ఫ్యాషన్ డిజైనర్, వ్యాపారవేత్త టాన్ ఫ్రాన్స్ ఒక ఇంటర్వ్యూలో తాను తన జీన్స్‌ను 20 సార్లు ధరించిన తర్వాత ఉతుకుతానని పేర్కొన్నారు. సాధారణంగా, జీన్స్‌ను 10 నుండి 12 సార్లు ధరించిన తర్వాత ఉతకాలి. అయితే, మేము ఇప్పటికే చెప్పినట్లుగా, మీరు జీన్స్ ధరించే కాలం కూడా ముఖ్యమైనదే. మీరు చాలా వేడిగా లేదా చెమట ఎక్కువగాఉండే

ఉండే ప్రాంతంలో ఉన్నట్లయితే, వాటిని 2 నుండి 3 సార్లు ధరించిన తర్వాత ఉతకడం ఉత్తమం. శీతాకాలంలో, మీరు జీన్స్‌ను 7 నుండి 8 సార్లు ధరించిన తర్వాత ఉతకవచ్చు. తరచుగా ఉతకడం వల్ల రంగు వెలిసిపోవడానికి, బట్ట వదులుగా మారడానికి కారణమవుతుందని గుర్తుంచుకోండి.. కాబట్టి అవసరమైనప్పుడు మాత్రమే వాటిని ఉతకడం ఉత్తమం.

# అమ్మగా.. క్రికెటర్‌గా.. రెండింటినీ బ్యాలెన్స్ చేసేలా ఐసీసీ కొత్త పాలసీ



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా క్రికెటర్ల కెరీర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఒక మైండ్ బ్లోయింగ్ ప్లాన్ వేసింది. డెలివరి తర్వాత మహిళా క్రికెటర్లు మళ్లీ మైదానంలోకి రీ-ఎంట్రీ ఇచ్చేందుకు వీలుగా రిటర్న్ టు ప్లే పోస్ట్-ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్ ను లాంచ్ చేసింది. మాతృత్వం, క్రికెట్ అనేవి వేర్వేరు కాదు.. రెండూ కలిసే కొనసాగవచ్చు అనే మెసేజ్‌తో ఈ సరికొత్త రూల్స్ తీసుకొచ్చింది. మహిళా క్రికెట్ ప్రొఫెషనల్‌గా మారుతుండటంతో.. వారి సంక్షేమాన్ని, ఆటను బ్యాలెన్స్ చేయడానికి ఐసీసీ ఈ స్టెప్ వేసింది. గర్భధారణకు సంబంధించిన నిర్ణయాలు పూర్తిగా ప్లేయర్ల వ్యక్తిగతం, క్రికెట్ బోర్డులు ఎలాంటి ప్రెగ్నెన్సీ టెస్టులు తప్పనిసరి చేయొద్దని ఐసీసీ క్లియర్‌గా చెప్పింది. మహిళా క్రికెటర్లు ప్రసవం తర్వాత గ్రౌండ్‌లోకి అడుగు పెట్టేందుకు ఐసీసీ అద్భుతమైన 6 =ం ఫ్రేమ్‌వర్క్‌ను సెట్ చేసింది. ప్రసవం జరిగిన మొదటి 6 వారాల్లో రెడీ దశతో మొదలు పెట్టి తేలికపాటి కదలికలు, సైకలాజికల్ సపోర్ట్ అందిస్తారు. ఆ తర్వాత 6-8 వారాల్లో రివ్యూ దశలో మెడికల్ స్పెషలిస్టు వారి రికవరీని అసెస్ చేస్తారు. 8-16 వారాల్లో రీస్టోర్ ద్వారా రన్నింగ్, స్ట్రెంత్ ట్రైనింగ్ ప్రారంభిస్తారు. ఆ తర్వాత రీకండిషన్ దశలో గాయాల బారిన పడకుండా బాడీని రీబిల్డ్ చేస్తారు. చివరిగా రిటర్న్, రిఫైన్ దశల ద్వారా ప్లేయర్లు మళ్లీ కాంపిటేటివ్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నారు.

**బేబీ కేర్‌తో ట్రావెల్:**

కేవలం ఫిజికల్ రికవరీ మాత్రమే కాదు, ప్రాక్టికల్ సపోర్ట్ సిస్టమ్స్ కోసం ఐసీసీ అదిరిపోయే ఆఫర్స్ తీసుకొచ్చింది. ప్లేయర్లకు ఫ్లెక్సిబుల్ ట్రైనింగ్ ఎన్విరాన్‌మెంట్, చైల్డ్ కేర్, బ్రెస్ట్ ఫీడింగ్ సౌకర్యాలతో పాటు విదేశీ టూర్ల సమయంలో కేర్‌టేకర్‌ను కూడా తమతో పాటు తీసుకెళ్లే క్రేజీ ఆప్షన్ ఇచ్చింది. గర్భధారణ సమయంలో ఆడలేని ప్లేయర్లకు కోచింగ్ లేదా అనలిస్ట్ లాంటి ఆల్టర్నేటివ్ రోల్స్ ఇవ్వాలని, అలాగే రికవరీ పీరియడ్‌లో కాంట్రాక్ట్ ఎక్స్‌టెన్షన్స్ కూడా పరిశీలించాలని ఆయా బోర్డులకు ఐసీసీ సూచించింది. ఈ సమయంలో ప్లేయర్లు ఒంటరిగా ఫీల్ అవ్వకుండా మెడికల్, కోచింగ్ స్టాఫ్‌తో రెగ్యులర్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలని తెలిపింది.

**మైదానంలో రచ్చ లేపిన సూపర్ మామ్స్:**

ఇప్పటికే ఎంతో మంది మహిళా క్రికెటర్లు అమ్మలుగా ప్రమోషన్ పొందాక కూడా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సత్తా చాటి హిస్టరీ క్రియేట్ చేశారు. పాకిస్తాన్ స్టార్ బిస్మా మారూఫ్ ప్రెగ్నెన్సీ బ్రేక్ తర్వాత 2022లో తిరిగొచ్చి ఉమెన్స్ వరల్డ్ కప్‌లో కెప్టెన్‌గా చెలరేగిపోయింది. న్యూజిలాండ్‌కు చెందిన అమీ సాటర్త్‌వైట్ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత రీ-ఎంట్రీ

ఇచ్చి ఎంతోమంది తల్లులకు స్ఫూర్తిగా నిలిచింది. ఆస్ట్రేలియాకు చెందిన సారా ఇలియట్ తల్లయ్యాక కూడా యాషెస్ సిరీస్‌లో సెంచరీతో చెలరేగింది. ఇంగ్లాండ్ లెజెండ్ ఎనిడ్ బేక్‌వెల్ మాతృత్వం తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్‌లో ఎంట్రీ ఇవ్వగా.. వెస్టిండీస్ ప్లేయర్ ఆఫీ ఫ్లెచర్ వికెట్ తీసిన ప్రతిసారీ తన కొడుకు కోసం స్పెషల్ సెలబ్రేషన్స్ చేసేది.. మన ఇండియా నుంచి స్నేహ దీప్తి, కువైట్ నుంచి మరియం ఒమర్ కూడా తల్లైన తర్వాత గ్రౌండ్‌లోకి అడుగుపెట్టి సత్తా చాటారు. మహిళా క్రికెటర్ల కెరీర్‌ను మరింత సస్టైనబుల్‌గా మార్చడంలో ఐసీసీ తీసుకున్న ఈ నిర్ణయం నిజంగా గేమ్ ఛేంజర్.

# 12 ఓవర్లకి 12 పాయింట్లు కట్.. ఇంగ్లాండ్‌కు గట్టి షాక్ ఇచ్చిన ఐసీసీ




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ జట్టుకు ఒకేసారి రెండు షాక్స్ తగిలాయి. ఒకవైపు రెండో టెస్టులో కివీస్ చేతిలో 253 రన్స్ తేడాతో ఘోర పరాజయం చవిచూడగా, మరోవైపు స్లో ఓవర్ రేట్ కారణంగా ఐసీసీ ఆ జట్టుకు భారీ పెనాల్టీ విధించింది. ఈ పరిణామాలతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలనే ఇంగ్లాండ్ ఆశలు మరింత సంక్లిష్టంగా మారాయి. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో ఇంగ్లాండ్ ఏడో స్థానంలో నిలిచింది.

**12 ఓవర్లు లేట్.. 12 పాయింట్లు కట్:**

ఆదివారం ముగిసిన రెండో టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోవడంతో డబ్ల్యూటీసీ పట్టికలో ఆ జట్టు పర్సంటేజీ 34.72 శాతం నుంచి ఒక్కసారిగా 26.38 శాతానికి పడిపోయింది. ఈ టెస్టు మ్యాచ్‌కు ముందు ఇంగ్లాండ్ ఖాతాలో 50 పాయింట్లు ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ నిర్ణీత సమయం కంటే ఏకంగా 12 ఓవర్లను ఆలస్యంగా వేయడంతో 12 పాయింట్లను కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఇంగ్లాండ్ పాయింట్ల సంఖ్య 38కి పడిపోయింది.

**ఇంగ్లాండ్ జట్టుకు మ్యాచ్ ఫీజులో 50 శాతం ఫైన్:**

రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అందుబాటులో లేకపోవడంతో ఈ మ్యాచ్‌కు జో రూట్ తాత్కాలిక సారథిగా కొనసాగారు. స్లో ఓవర్ రేట్ కారణంగా కేవలం పాయింట్ల కోత మాత్రమే కాకుండా, కెప్టెన్‌గా వ్యవహరించిన జో రూట్‌తో పాటు జట్టులోని సహచరులందరికీ ఐసీసీ 50 శాతం మ్యాచ్ ఫీజును జరిమానాగా విధించింది.

**కెప్టెన్ బెన్ స్టోక్స్ రీ-ఎంట్రీ:**

ఇంగ్లాండ్ ఫ్యాన్స్‌కు ఒక గుడ్ న్యూస్.. బాక్సర్‌తో గొడవ కారణంగా రెండో టెస్టుకు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మళ్లీ తుది జట్టులోకి రాబోతున్నాడు. న్యూజిలాండ్‌తో జరగబోయే మూడో టెస్టు కోసం ప్రకటించిన స్క్వాడ్‌లో అతనికి చోటు లభించింది. కెప్టెన్ తిరిగి రావడంతో ఇప్పుడు తుది జట్టు నుంచి ఎవరిని పక్కన పెడతారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో, సిరీస్ విజేతను తేల్చే మూడో టెస్టు జూన్ 25 నుంచి నాటింగ్‌హామ్ వేదికగా స్టార్ట్ కానుంది.

# ఐపీఎల్‌లో మరో బిగ్ ట్రేడ్: హార్దిక్ కోసం రాజస్థాన్ ప్రయత్నం.. ఆ స్టార్ ప్లేయర్‌ని ఇవ్వమన్న ముంబై!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన తర్వాత ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌కు వచ్చి జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, ఇప్పుడు ఆ జట్టును వీడేందుకు సిద్ధమయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్ల మధ్య వచ్చిన విభేదాల వల్లే హార్దిక్ ముంబై ఫ్రాంచైజీని వదిలి వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.

**రాజస్థాన్ నుంచి ముంబైకి రానున్న డాషింగ్ ఓపెనర్:**

రెవ్‌స్పోర్ట్జ్ నివేదిక ప్రకారం.. హార్దిక్ పాండ్యాను ట్రేడ్ చేసుకోవడానికి రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ రేసులో ముందుంది. ఈ డీల్‌లో భాగంగా రాజస్థాన్ తమ స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను ముంబై ఇండియన్స్‌కు అప్పగించనుండగా, హార్దిక్ పాండ్యా ఆర్‌ఆర్ గూటికి చేరనున్నాడు. ముంబై రంజీ జట్టుకు ఆడే జైస్వాల్‌కు, ఎంఐ ఫ్రాంచైజీలోకి రావడం ఒక పర్ఫెక్ట్ హోమ్‌కమింగ్ లాంటిదని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**అందుకే ముంబై వైపు జైస్వాల్ చూపు:**

గత ఏడాది కాలంగా యశస్వి జైస్వాల్ భవిష్యత్తుపై అనేక ఊహాగానాలు కొనసాగుతున్నాయి. సంజు శాంసన్ రాజస్థాన్ రాయల్స్ నుంచి నిష్క్రమించిన తర్వాత జైస్వాల్ ఆ జట్టుకు బిగ్గెస్ట్ స్టార్ అవుతాడని, అలాగే కెప్టెన్సీ రేసులోనూ అతనే ముందుంటాడని అందరూ అనుకున్నారు. కానీ రాజస్థాన్ మేనేజ్‌మెంట్ జైస్వాల్‌ను కాదని రియాన్ పరాగ్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది. అంతేకాదు, బ్యాటింగ్ విభాగంలో 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ అదిరిపోయే పర్ఫామెన్స్‌తో మోస్ట్ ఎక్సైటింగ్ టాలెంట్‌గా ఎదిగాడు. దీంతో తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌లో పెట్టడానికి రాజస్థాన్ నుంచి బయటకు రావడమే జైస్వాల్‌కు ఉత్తమమైన ఆప్షన్ అని భావించాడు.

**ముంబైలో సీనియర్ల ప్రక్షాళన:**

ముంబై ఇండియన్స్ కేవలం హార్దిక్ పాండ్యానే కాదు, జట్టులోని వయసు పైబడుతున్న సీనియర్ స్టార్లను వదిలించుకోవాలని చూస్తోంది. ఈ క్రమంలోనే టీ20 స్పెషలిస్ట్ సూర్యకుమార్ యాదవ్ కూడా కొత్త టీమ్ కోసం చూస్తున్నట్లు టాక్. ఉత్తరాదికి చెందిన రెండు ఫ్రాంచైజీలు సూర్యకు కెప్టెన్సీ ఆఫర్ ఇస్తూ తమ జట్టులోకి లాగేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి.

# తానొకటి తలచిన.. అన్‌లక్కీ తెలుగమ్మాయ్ తెరవెనక కథ!

పెళ్లి చూపులు- లాంటి క్లాసిక్ బ్లాక్‌బస్టర్ తో సోలో హీరోయిన్‌గా కెరీర్‌ను టేకాఫ్ చేసుకుంది తెలుగమ్మాయి రీతూ వర్మ. అంతకుముందు కొన్నేళ్లుగా ఇండస్ట్రీలో ఉన్నా -పెళ్లి చూపులు- తెచ్చిన గుర్తింపే వేరు! ఓవర్ నైట్ స్టార్ డమ్ పెంచిన చిత్రమిది. ఆ తర్వాత దుల్కర్ సల్మాన్, చియాన్ విక్రమ్, గోపీచంద్ లాంటి క్రేజీ ..అగ్ర హీరోల సరసన వరుసగా అవకాశాలను అందుకుంది. అయితే గ్లామర్ పరిశ్రమలో ప్రతిభ ఎంత ఉన్నా.. అదృష్టం కూడా కలిసిరావాలనే దానికి రీతూ వర్మ కెరీర్ ఒక ఉదాహరణ. నటిగా ఎదిగే క్రమంలో.. కమర్షియల్ సినిమాలతో సత్తా చాటుతూ దూసుకెళ్లాల్సిన సమయంలో తన కెరీర్ గురించి ఎంత పెద్దగా ఊహించుకుందో.. అందుకు అతీతంగా దురదృష్టవశాత్తూ కొన్ని దెబ్బలు పడ్డాయి.



బ్రౌన్ రంగులో చేతనా పాండే ఆకర్షణీయమైన 'చాక్లెట్ గ్లామ్' లుక్

ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ - స్టార్ డైరెక్టర్ గౌతమ్ మీనన్ కాంబినేషన్‌లో వచ్చిన -ధృవనక్షత్రం- తన కెరీర్ గేమ్ ఛేంజ్ చేస్తుందని ఆశించింది. కానీ అలాంటి అత్యంత ప్రతిష్టాత్మక చిత్రంలో హీరోయిన్‌గా అవకాశం దక్కినా అది కలిసి రాలేదు. తన కెరీర్‌ను అంతర్జాతీయ స్థాయికి రీడిఫైన్ చేసేంత గొప్ప ప్రతిభావంతులతో పనిచేసే ఛాన్స్ వచ్చినా దురదృష్టవశాత్తూ ఆ సినిమా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడటం, రిలీజ్ ఏళ్ల తరబడి ఆలస్యం అవ్వడం ఈ తెలుగమ్మాయిని వేధించింది. ఇంతటి క్రేజీ సినిమాలో భాగమయ్యాక కూడా అది ప్రేక్షకులకు దూరం అవ్వడాన్ని రీతూ జీర్ణించుకోలేని దుస్థితి ఏర్పడింది.

అయినా.. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా రీతూ వర్మ మొక్కవోని దీక్షతో తన పంథాలో ముందుకు సాగుతోంది. నటిగా కెరీర్ పరంగా గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా వైవిధ్యమైన సినిమాలను ఎంచుకుంటోంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ సరసన భారీ బడ్జెట్‌తో పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న -భరతవర్ష- సాగా ఆఫ్ షులా- అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాపై రీతూ వర్మ చాలా హోప్స్ పెట్టుకుంది. కెరీర్‌లో తప్పనిసరిగా ఒక భారీ హిట్ పడాల్సిన అత్యంత కీలకమైన సమయంలో ఈ హిస్టారికల్ డ్రామాలో భాగం కావడం విశేషం.

జాతీయ అవార్డు గ్రహీత, వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిస్తున్న -భరతవర్ష- సాగా ఆఫ్ షులా- సినిమా కథాంశం భారతదేశ ప్రాచీన కాలం, చారిత్రక యుద్ధాల నేపథ్యంతో ముడిపడినది. కమర్షియల్ హంగులతో పాటు అద్భుతమైన విజువల్స్, అప్పటి సంస్కృతీ సంప్రదాయాల నేపథ్యంలో ఒక యోధుడి కథగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమా గోపీచంద్ కెరీర్‌కు పూర్తి వైవిధ్యమైనది.. ఎందుకంటే అతడు తన రెగ్యులర్ మాస్ ఇమేజ్‌ను పక్కనబెట్టి రాజుల కాలం నాటి ఒక సరికొత్త మేకోవర్‌తో కనిపించనున్నారు. అటు సంకల్ప్ మార్క్ మేకింగ్, ఇటు గోపీచంద్ యాక్షన్ ఎలిమెంట్స్ ఈ సినిమాను

ఇద్దరి కెరీర్‌కు ఎంతో ప్రత్యేకంగా మార్చబోతున్నాయి.ఈ చారిత్రక కథాంశంలో నటిగా తనను తాను నిరూపించుకోవడానికి రీతూ వర్మకు చాలా ఎక్కువ స్కోప్ ఉంది. కేవలం ఒక సాదాసీదా హీరోయిన్ పాత్రలా కాకుండా... కథను మలుపు తిప్పే బలమైన, రాచరికపు లేదా చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాత్రలో తను కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సంకల్ప్ రెడ్డి సినిమాల్లో మహిళా పాత్రలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది కాబట్టి... రీతూ వర్మ తన నటనతో మరోసారి మెప్పించే వీలుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తే అన్‌లక్కీ హీరోయిన్ అనే ముద్రను చెరిపేసి రీతూ వర్మ దక్షిణాదిన మళ్లీ ఒక రేంజ్‌లో బిజీ అవ్వడం ఖాయం.



బీచ్ ఒడ్డున వర్షిణి సౌందరరాజన్ సహజమైన ఆకర్షణతో మెరిసిపోతున్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965